ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -58 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 10 జూన్ 2025

# స్వర్ణాంధ్రకు కొత్త రూపు..!

## స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు

- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం



అమరావతి, **జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు...ఎంఎస్ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు.

మిగతా 2లో

# కొమ్మినేని అరెస్ట్

## టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం

మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన



అమరావతి, **జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):** టీవీ చర్చలో అమరవాతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో



## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం..

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

సాక్షి జర్నలిస్టుల వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర ఆగ్రహం

ఒక ప్రాంత మహిళలను అవమానించడం

, అసభ్య పదజాలం వాడటంపై మండిపాటు

2లో.

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం
# కక్షసాధింపులకు పరాకాష్ఠ

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ

మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



అమరావతి, **జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు.“ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరపున వీరెవ్వరూ గొంతెత్తకుండా,

మిగతా 2లో



## ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

ఆన్‌లైన్ స్థానంలో మాన్యువల్ కౌన్సెలింగ్‌కు మంత్రి లోకేశ్ ఆమోదం

ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న మంత్రి

ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందుల వల్లే ఈ నిర్ణయం

2లో.

## టీపీసీసీ కొత్త కమిటీ
# వచ్చేసింది

కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు

ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, వంశీకృష్ణకు ఉపాధ్యక్ష పదవులు

ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య కూడా వైస్ ప్రెసిడెంట్లు

ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయికి ప్రధాన కార్యదర్శి పోస్టులు

హైదరాబాద్: **జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఖ

మిగతా 2లో



## సీడబ్ల్యూసీ వల్లే
# డిజైన్ మార్పు

## కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ.

కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్

సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్

ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్

మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి



2లో.

# చెలరేగిన మావోయిస్టులు

## మందుపాతర పేల్చి ఎఎస్పీ హతం

-ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన



రాయ్‌పూర్,**జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):** వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు.

మిగతా 2లో

# చెలరేగిన మావోయిస్టులు

## మందుపాతర పేల్చి ఏఎస్పీ హతం -ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

(మొదటి పేజీ తరువాయి)

దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా–ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు.



గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ– సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాం÷–రతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు– తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో పార్టీ కేంద్ర కమిటీ– సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

------------

# సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు

హైదరాబాద్:**జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు.

"తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు. "ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.

ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

# టీపీసీసీ కొత్త కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ ఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.



# కక్షసాధింపులకు పరాకాష్ఠ

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు.

తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్ట్‌లు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా? ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014–19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు.

కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి" అంటూ జగన్ హెచ్చరించారు.

# కొమ్మినేని అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

# ఎస్‌జీటీ టీచర్ల బదిలీల ప్రక్రియలో మార్పులు

అమరావతి, **జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
రాష్ట్రంలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జీటీ) బదిలీల ప్రక్రియలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ బదిలీల కోసం ఇప్పటివరకు అనుసరిస్తున్న ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానానికి బదులుగా, మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు

గత కొంతకాలంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుండగా, దీనివల్ల ఉపాధ్యాయులు పలు సాంకేతిక, ఇతరత్రా సమస్యలు ఎదుర్కొంటున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. మాన్యువల్ పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందని, తమకు న్యాయం జరుగుతుందని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు కూడా మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ విధానంలోని లోపాలను వివరిస్తూ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాన్యువల్ కౌన్సెలింగ్‌కు అనుమతించాలని వారు కోరారు. ఉపాధ్యాయ సంఘాలు మరియు ఎమ్మెల్సీల నుంచి వచ్చిన అభ్యర్థనలను, ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను సమగ్రంగా పరిశీలించిన మంత్రి లోకేశ్, ఎస్‌జీటీల బదిలీలను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారానే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఉపాధ్యాయ వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

# స్వర్ణాంధ్రకు కొత్త రూపు..!

సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు– తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ఎ÷–లాన్ సిద్ధమైనట్లు– చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు–లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టె–క్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం–2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ

ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ–4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ– సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం–బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం..

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ



అమరావతి, **జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
రాజకీయ నాయకుల అండతో నడిచే కొన్ని మీడియా సంస్థలు సమాజానికి అత్యంత ప్రమాదకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు చెందిన జర్నలిస్టులు ఒక ప్రాంత మహిళలను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం వాడటంపై ఆమె తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ఆమె విలేకరులతో మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జర్నలిస్టులు ఇలాంటి అసత్య కథనాలను ఎలా ప్రసారం చేస్తారని ప్రశ్నించారు. విషయాన్ని వివరిస్తూ, "గుంటూరులో 150 ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయని, అవి ఫీమేల్ సెక్స్ వర్కర్స్‌తో రిజిస్టర్ అయి పనిచేస్తున్నాయని ఓ జర్నలిస్టు అన్నారు. ఇది పూర్తిగా తప్పు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఇచ్చిన డేటా ప్రకారం ప్రతి జిల్లాలో, ప్రతి ఊరిలో ఎంతమంది ఫీమేల్ సెక్స్ వర్కర్స్ ఉన్నారు, ఎంతమంది ఎన్జీఓలు వారితో పనిచేస్తున్నారనేది చాలా స్పష్టంగా ఉంటుంది. ఎవరో చేసిన స్టడీ ఆధారంగా టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిందని కోట్ చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో కూడా ఒక ప్రాంతం పేరు చెప్పలేదు, రాష్ట్రం గురించి మొత్తం చెప్పారు. కానీ వీళ్లు రాజకీయ కారణాలతో దాన్ని వాడుకుని ఒక ప్రాంత మహిళలను అవమానించడం చాలా తప్పు" అని శైలజ అన్నారు.

ప్రభుత్వాలు గానీ, ఎన్జీఓలు గానీ ఎవరైనా సరే, ఇంగ్లీషులో 'ప్రాస్టిట్యూట్స్' అనో, తెలుగులో 'వేశ్యలు' అనో ఎక్కడా వాడరని, 'సెక్స్ వర్కర్స్' అనే పదాన్నే ఉపయోగిస్తారని శైలజ స్పష్టం చేశారు. "అలాంటిది, మహిళలు, పిల్లలు చూసే ఒక పబ్లిక్ ఛానల్‌లో ఆ పదం వాడారంటే అది ఎంత అవమానకరం? అమరావతి ప్రాంత ఆడవాళ్లు ఏం పాపం చేశారు? ప్రభుత్వం అడిగితే రాజధాని కోసం భూములిచ్చారు, త్యాగం చేశారు. ఆ త్యాగానికి ప్రతిఫలంగా గత ఐదేళ్లలో వాళు రోడ్లెక్కారు, పోలీస్ స్టేషన్ల చుట్టూ, మహిళా కమిషన్ చుట్టూ తిరిగారు. ఎక్కడా న్యాయం జరగలేదు. ఇప్పుడు ప్రభుత్వాలు మారి, అమరావతి అభివృద్ధి దిశగా అడుగులేస్తుంటే ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు చేసి, ఎవరూ వాడని మాటలతో వాళ్లను కన్నీళ్లు పెట్టేలా చేశారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

సోషల్ మీడియాలో మాట్లాడినా కొన్ని సెక్షన్లు వర్తిస్తాయని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే శిక్ష పడదని అనుకోవద్దని ఆమె హెచ్చరించారు. "మీడియా చాలా బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రజల పక్షాన నిలవాలి, ప్రభుత్వంలోని మంచి చెడులను ప్రజలకు చేరవేయాలి. అలా కాకుండా రాజకీయ నాయకుల నీడలో నడిచే ఛానళ్లు సమాజానికి చాలా ప్రమాదకరం. గతంలో రైతులను 'పెయిడ్ ఆర్టిస్టులు' అని కొన్ని మీడియా ఛానళ్లు అంటే, ఆ రైతులే నా మీదకు దాడికి వచ్చారంటూ ఒక జర్నలిస్ట్ రైతులపై కేసు పెట్టారు. రెచ్చగొట్టడం ఎందుకు, మళ్లీ వాళ్లపై కేసులు పెట్టడం ఎందుకు? పొరపాటు జరిగిందని చెప్పాలి కదా" అని శైలజ ప్రశ్నించారు. ఈ విషయంలో ఇప్పటికే ఒకరిని అరెస్ట్ చేశారని, డీజీపీకి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. "ఇది మళ్లీ పునరావృతం కాకుండా జాతీయ మహిళా కమిషన్‌కు కూడా లేఖ రాశాను. వాళ్లు కూడా దీన్ని సుమోటోగా తీసుకుని, కేంద్ర ప్రభుత్వానికి లేదా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రాసి, ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడాలని కోరాను. అధికారాలను దుర్వినియోగం చేయకూడదు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రాసి, మీడియా ఛానల్ అండ చూసుకుని ఇష్టమొచ్చినట్టు మాట్లాడేవారిపై, అవసరమైతే ఆ ఛానళ్లను మూసివేసే అధికారం కూడా ప్రెస్ కౌన్సిల్‌కు ఉంది, చర్యలు తీసుకోమని మేం సూచిస్తాం" అని శైలజ వివరించారు. మహిళా కమిషన్‌కు నేరుగా అరెస్ట్ చేసే అధికారాలు లేవని, చట్ట ప్రకారం ఎస్పీ లేదా డీజీపీకి చర్యలు తీసుకోమని చెప్పగలమని అన్నారు. "మాకు వచ్చిన ఫిర్యాదు ఆధారంగా లేదా సుమోటోగా కేసు తీసుకుని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని, ఫిర్యాదుదారులను పిలిపించి విచారించే అధికారం మాకుంది. ఏ ఉద్దేశంతో ఆ మాటలు అన్నారో, వారి దగ్గర ఉన్న ఆధారాలు ఏమిటో తెలుసుకుంటాం. వారు చెప్పిన దాంతో మేము సంతృప్తి చెందకపోతే, ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశంతో చేశారని తేలితే, శిక్షార్హులని సంబంధిత అధికారులకు తెలియజేస్తాం" అని తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులో రెండో వ్యక్తికి, అలాగే సాక్షి మీడియా యాజమాన్యానికి, చీఫ్ ఎడిటర్‌కు సమన్లు సిద్ధమవుతున్నాయని శైలజ వెల్లడించారు. "నిజంగా మహిళల గురించి అంత కన్సర్న్ ఉంటే, 'మా ఛానల్ తప్పు చేసింది, క్షమాపణ కోరుతున్నాం' అని ఒక మాట చెప్పొచ్చు కదా? అది చేయకుండా, అసలు విషయం నుంచి దృష్టి మళ్లించడానికి ఇప్పుడు బయటకొచ్చి మాట్లాడుతున్నారు" అని ఆమె విమర్శించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకూడదని ఆమె స్పష్టం చేశారు.

# యోగాను ప్రతి ఒక్కరు దైనందిక జీవనం లో భాగం చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య

**కర్నూలు, ప్రతినిధి జూన్ 9(రిపబ్లిక్ న్యూస్)**
-ప్రజలు యోగాను తమ దైనందిన జీవనం లో భాగంగా చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మూడు రంగుల బెలూన్లను గాలిలోకి వదిలి ర్యాలీని ప్రారంభించారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో యోగా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ రంగోలి, వ్యాసరచన, వక్తృత్వ, యోగా పోటీలతో పాటు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు యోగ పట్ల మంచి అవగాహనతో ఉన్నారని, యోగాను ప్రాక్టీస్ చేస్తూ ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి మరియు మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా కార్యక్రమాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని లబ్ధి






పొందాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, యోగాతో రోగాలు దూరం, యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుంది, యోగా ద్వారా ఆరోగ్యం ఆనందం పొందండి అని ర్యాలీలో ప్రజలు నినాదాలు చేస్తూ మరియు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొన్నారు.
ర్యాలీ లో కర్నూల్ మున్సిపల్



కమిషనర్ రవీంద్రబాబు, డి టి సి శాంత కుమారి, డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిఎంహెచ్ఓ శాంతి కల, హౌసింగ్ పీడీ చిరంజీవి, డి సి ఓ రామాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ , డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, వెంకటరమణయ్య డ్వామా పిడి, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ ,మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్న రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, మెప్మా, ఫారెస్ట్ అధికారులు డి ఆర్ డి ఎ , మెప్మా ఆర్పీలు, సివోలు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కోచింగ్ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి:ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాలోని 81 ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో ఇష్టారాజ్యంగా ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, శానిటరీ, స్ట్రక్చరల్ సాండ్నెస్ సర్టిఫికెట్, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లేకపోయిన, పరికరాలతో కూడిన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ ల్యాబ్స్, లైబ్రెరీ, లేపోయిన, విద్యా అర్హత లేని లెక్చరర్స్ కి రిక్రూట్మెంట్ చేసుకొంటూ కళాశాల కోర్సులతోపాటు వాటికి అందంగా నియాన్ ఐసి, నియాన్ పార్క్, ఎన్పిఎల్, సూపర్ -60, సి -120, మెడికన్, ఎయిమ్స్-160, సూపర్ చైనా, కోస్ పార్క్ జెడ్ స్ట్రీట్, ఎన్ఎంపిఎల్ స్పార్క్, జెఇ, నీట్, షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ పేర్లతో సెక్షన్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు అని అన్నారు. అలాగే కళాశాలలు అన్నీ కూడా కమర్షియల్



కాంప్లెక్స్ లోనే నడపడం వల్ల విద్యార్థులు కళాశాలకు వచ్చే సందర్భంలోనూ తిరిగి వెళ్లే సందర్భంలోనూ ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని, కళాశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, షూ, బెల్ట్, ఇతర స్టేషనరీ విక్రయిస్తున్నారాని, విద్యార్థులు మానసిక శరీరక ఉల్లాసం కోసం ఏ రకమైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటం లేదు అన్నారు. అలగే చాలా కళాశాలలు ప్రతి సంవత్సరం ఆఫీయేషన్ రెన్యువల్




చేసుకోకపోయినా సిఫ్టింగ్ పర్మిషన్ రాకపోయినా చైతన్య, నారాయణ, స్టెల్లా, సృజన, ఎస్ వి వోకేషనల్, విజన్, శ్రీనివాస, నిధి, గ్లోబల్, వెంకటేశ్వర, మొదలగునవి నడుపుతున్నారాని వీటన్నిటి పైన జిల్లావ్యాప్తంగా విచారణ కమిటీ వేసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడవని కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని లేనిపక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు అమర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కి 95 ఫిర్యాదులు.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 9)**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయి. నా నలుగురు కుమారులు నాకు అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు మండలం, నిడ్జూరు గ్రామంకు చెందిన కె. సుంకులమ్మ ఫిర్యాదు చేశారు. 4 ఎకరాల 50 సెంట్ల పొలాన్నినా మరిది లక్ష్మన్న ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నాడని చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, దిగువపాడు గ్రామానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా, మహబూబా బాద్ , లెనిన్ నగర్ కు చెందిన గండికోట శీను అనే వ్యక్తి



ఆదోని ట్రాన్స్ పోర్టు ఆఫీసు నుండి లారీ బాడుగ కు తీసుకొని అందులో జెసిబి ని ఎక్కించుకుని మహరాష్ట్ర కు తీసుకెళ్ళాడు , మరి అక్కడి నుండి వరంగల్ జిల్లా కు తీసుకెళ్ళాడు, మొత్తం రూ. 63 వేలు బాడుగ మాట్లాడుకుని రూ. 20 వేలు మాత్రమే ఇచ్చి రూ. 43 వేలు ఇవ్వకుండా చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేస్తున్నాడని న్యాయం చేయాలని ఆదోనికి చెందిన నాగలక్ష్మీ ఫిర్యాదు చేశారు. 34 సం. నా కుమారుడు వినయ్ కుమార్ ఒక సంవత్సరం నుండి కనిపించడం లేదని ఆచూకి తెలపాలని కర్నూలు, జోహారాపురం గ్రామానికి స్వామి దాసు ఫిర్యాదు చేశారు. వెల్దుర్తికి చెందిన శ్రీశైలం వాసు నా పొలాన్ని ఆక్రమించికోవాలని ప్రయత్నిస్తున్నాడని కర్నూలుకు చెందిన రవి ఫిర్యాదు చేశారు. పొలానికి వెళ్ళేందుకు లేకుండా కంచె వేసి, కేసు రాజీ కావాలని పెద్దమామ వెంకటేష్, రెండవ మామ గోవిందు లు బెదిరిస్తున్నారని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన పార్వతి ఫిర్యాదు చేశారు. మా వీధిలో ఇళ్ళ ముందు ఆటోల్లో కూర్చుని కొంతమంది మద్యం సేవిస్తూ అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుండడం తో రోడ్డు పై వచ్చి , పోయే బైక్ లు కనపడక చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని కర్నూలు బుధవార పేటకు చెందిన చాముండేశ్వరి ఫిర్యాదు చేశారు.
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.
ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కులో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకోవాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి బాబు

**కర్నూలు ప్రతినిధి జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాలతో కలిపి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునియప్ప మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో అన్యాయంగా తొలగించిన 2500 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధులలోకి తీసుకోవాలని, 8 నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి కార్మికుల వేతనాలు చెల్లించాలని, నిర్బంధంతో కార్మికుల సమ్మెను భగ్నం చేయాల నే ఆలోచనను యాజమాన్యం ప్రభుత్వం మానుకోవాలన్నారు. మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు పరిశ్రమ ను ఆదుకోవడంలో విఫలం చెందారని వారు విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయమని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా కు అప్పజెప్పి విశాఖ ఉక్కు పరిశ్రమ ఉత్పత్తికి, అభివృద్ధికి సహాయం చేస్తామని కేంద్ర స్టీలు పరిశ్రమ ల శాఖ మంత్రి కుమారస్వామి చెప్పినట్టే చెప్పి దొడ్డిదా రిలో విశాఖను ప్రైవేటు పరం చేయడానికి కుట్రలుపన్నుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



తక్షణమే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో తొలగించిన 2,500 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులకు తీసుకోవాలని, విశాఖకు ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించాలని, సమ్మె చేస్తున్నటువంటి కార్మికులపై పోలీసుల వేధింపులను ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బతకన్న, ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేయించమని వాగ్దానాలు చేసి ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు కొత్తగా ఏర్పాటు చేస్తున్న మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ కి సొంతగనుల కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం అడుగుతున్నారే గాని విశాఖ ఉక్కు కు సొంత గనులు కేటాయించాలని ఎందుకు అడగడం లేదని వారు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు





ప్రైవేటుకరణ ఆపేంతవరకు పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు బి వెంకటేష్ టి రామాంజనేయులు ఆర్ కృష్ణారెడ్డి బి.నల్లన్న,పురుషోత్తం, రాము,రేణుక సిఐటియు నగర నాయకులు విజయ్ కుమార్ రాధాకృష్ణ మైమూద్ ఐ ఎఫ్ టి యు నాయకులు సురేష్ నాయక్ రాజు ఐ. ఎన్ టి సి నాయకులు ప్రతాప్ తదితరులు హాజరు కావడం జరిగింది.

# నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించండి

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 13 అర్జీలు**





**కర్నూలు ప్రతినిధి జూన్ 09(రిపబ్లిక్ న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా నిర్దేశిత గడువులోపు వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. ఒక్కొక అర్జీదారుడి నుండి సమస్యను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధింత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన జైల్ వార్డర్ లకు సన్మానం





**నందికొట్కూరు , జూన్ 09, (రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు సబ్ జైల్ లో గత 5 సంవత్సరాలుగా పని చేస్తు ముగ్గురు వార్డర్లు బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన ముగ్గురు వార్డర్లను నందికొట్కూరు సబ్ జైల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. నందికొట్కూరు నుండి బదిలీపై కర్నూలు జిల్లా జైలుకు ఇబ్రహీం, మధు బాబు లు బదిలీపై వెళ్లారు వీరితో పాటు శ్రీనివాసులు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో జైల్ వార్డర్లు జహురుల్ళ,యున్స్, మారెన్న, లు పాల్గొన్నారు.

## మహిళలపై, విద్యార్థులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో

# ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి

**కర్నూలు ప్రతినిధి జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
మహిళలపై చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ అన్నారు. నంది విజయలక్ష్మి మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో దళిత మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార సంఘటన మరువక ముందే అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థిని హత్య చేసిన నిందితుల్ని తక్షణమే




అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని అత్యాచార హత్య ఘటన బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హింసను అరికట్టే చర్యల్లో పోలీసు యంత్రాంగం కూడా పూర్తిగా విఫలమయిందని ఆమె అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై విద్యార్థులపై చిన్నారులపై అత్యాచారాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని ఆమె తెలిపారు. అత్యాచారాలు హత్యల పైన స్పెషల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా ఫాస్టు ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలల్లో కేసు విచారణ జరిపి నిందితుల్ని చట్టప్రకారం శిక్షించేలా చర్యలను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# మహిళలను కించపరిస్తే కఠిన చర్యలు

**బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతా మాధురీ,**

**జిల్లా మహిళా అధ్యక్షురాలు గొంది పల్లి మాలతి డిమాండ్**



**కర్నూలు ప్రతినిధి జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్) :** అమరావతి మహిళల ను కించపరిస్తే కఠిన చర్యలు తప్పని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతా మాధురీ, జిల్లా మహిళా అధ్యక్షురాలు గొందిపర్ల మాలతి డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు, దాన్ని సమ ర్థించిన సాక్షి ప్రతినిధి కొమ్మినేని శ్రీనివాసరా వులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్, భారతీరెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. గత పాలకులు అమరావతి ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా కుట్రకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇలాంటి వికృత పోకడల్ని తీవ్రంగా ఖండించారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళల పట్ల చిత్తశుద్ధి ఉందా అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మహిళలను కించపరిచిన వారిని వదిలిపెట్టరన్నారు. సమాజంలో మహిళలంటే ఒక ఆదర్శమని మహిళలను టీవీ ఛానల్లో కించపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదన్నారు. మహిళ లేకపోతే సమాజమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అనిత, రజిత, సీతా,మస్తాన్ బీ, బిజెపి అధికార ప్రతినిధి గోరంట్ల రామాంజనేయులు,మండల అధ్యక్షుడు బి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

తిరుమల,: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కదగ్గర పడడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో అన్ని కంపార్ట్మెంట్స్ పూర్తిగా నిండిపోయి.. వెలుపల క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 20 గంటల సమయం పడుతోంది. సోమవరం కూడా రద్దీ కొనసగింది. 88,257 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా.. 45,068 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.68 కోట్లు- అని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఓవైపు వేసవి సెలవులు ముగింపుకు రావడం, మరోవైపు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రతి రోజు వేలాది మంది భక్తులు తిరుమలకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు- భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లను టీ-టీ-డీ అరేంజ్ చేస్తోంది. ఇటీ-వల కాలంలో మెట్ల మార్గం, రోడ్డు మార్గాల్లో పులులు సంచరిస్తుండడంతో.. భక్తులు రక్షణ కోసం టీటీడీ, ఫారెస్ట్, పోలీసుల అధికారులు చర్యలు తీసుకుంటు-న్నారు.

# పరిటాల ఇలాకాలో పైశాచికత్వ పాలన నడుస్తోంది.



**మూడు నెలల్లో మూడు అత్యాచారాలు**

**నేరనియంత్రలో పోలీసులు విఫలం**

**రాష్ట్రంలో దళిత,గిరిజన మహిళలకు రక్షణ లేదు**

**దళిత మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులు నిందితులను శిక్షించాలి**

**జిల్లా ఎస్పీ రత్న కి వినతి పత్రం అందజేత**

**మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**

**శ్రీ సత్య సాయి, జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):** పరిటాల ఇలాకాలో పైశాచికత్వ పాలన నడుస్తోందని మూడు నెలల్లో మూడు అత్యాచార్యులు జరగగా నేర నియంత్రణలో పోలీసుల వైఫల్యం కనిపిస్తుందనీ రాప్తాడు ఎమ్మెల్యే దుర్గేట్ ప్రకాష్ రెడ్డి అన్నారు. పుట్టపర్తి లోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ని కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఏడుగుర్రాలపల్లి గ్రామంలో జరిగిన దళిత మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినఒక దుర్మార్గుడు ఆ బాలికను బెదిరించి లొంగదీసుకుని వీడియో తీసి ఆ వీడియోను బయటకు పెడతానంటూ బెదిరించి బలత్కారం చేశాడు. అంతటి ఆగకుండా ఆ వీడియో చూపించి బ్లాక్‌మెయిల్ చేసి 14 మంది మైనర్ బాలికపై ఘోరంగా అత్యాచారం చేశారు. చివరకు వీడియో తీసిన వాడి తండ్రి కూడా ఆబాలికపై కన్నేసి బలత్కరించాడు. ఏడాదికాలంగా ఆ అమ్మాయిని చిత్రవదలకు గురి చేశారు. చివరకు న్యాయం కోసం పెద్దమనుషుల వద్దకు పంచాయితీ కోసం వెళితే ఆ పెద్దమనుషులు కూడా గద్దల్లా ఆ బాలికను బలత్కరించారు ఇంతటి నీచమైన నిందితులని ప్రత్యేకంగా దర్యాప్తు చేయించి యావజీవ కారాగార శిక్షపడే విధంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేసి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ,జిల్లా వైసీపీ నాయకులు, ఎస్సీ నాయకులు, జిల్లా ఎస్పీ రత్న కోరారు.

# విద్యార్థిని దారుణ హత్యను ఖండిస్తున్నాం

## జిల్లా కుల ప్రజా సంఘాల నాయకులు



**అనంతపురం, క్రైమ్ జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :** గిరిజన విద్యార్థిని దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని కుల,ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. గత ఐదు రోజుల క్రితం దారుణంగా హత్యగావించబడ్డ గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబీకులను వారి ఇంటి దగ్గరకు పోయి కుల,ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. అనంతరం వన్ టౌన్ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ను కలిసి జరిగిన దారుణం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి సురేష్, ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామన్న,ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి,సామాజిక న్యాయవేదిక శంకర కుళ్లాయప్ప,పసులూరి ఓబులేసు,సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు కలిసి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత,గిరిజన మహిళలకు బాలికలకు భద్రత కరువైందన్నారు. అందుకు వరస దారుణ సంఘటనలే నిదర్శనమన్నారు. ప్రేమ పేరుతో నయవంచనలు బలత్కార బెదిరింపులతో ఘోరాలకు తెగబడుతున్నారని మండిపడ్డారు. ఆదిలోనే ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే మరిన్ని హత్యలు అత్యాచారాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. మృతురాలు తన్మయి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దాడులకు తెగబడుతున్న వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దావీదు,ఎర్రి స్వామి,కుమార్,రామకృష్ణ,కుళ్లాయప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.



# పురవస్తు ప్రదర్శశాఖలో బదిలీ

## వీడ్కోలు సభ నిర్వహణ



**అనంతపురం, కల్చరల్ జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్ ) :** రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాఖలో ఆర్ కాలేజీలో పనిచేసిన ప్రాంతీయ అసిస్టెంట్ వంగాల రజితను అనంతపురం నుంచి తిరుపతికి బదిలీ చేశారు. బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సభ నిర్వహించారు. వీడ్కోలు సభకు జలసాధన సమితి రాష్ట్ర నాయకులు రామ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వంగాల వనితపురావస్తు ప్రదర్శన శాఖ ఆర్ కాలేజీలో 2018 నుంచి 2025 వరకు ఏడు సంవత్సరాలు ఆ శాఖకు తన సేవలను అందించారు. సేవలకు గాను కార్యాల సిబ్బంది ఉద్యోగస్తులు వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వంగాల రజిత మాట్లాడుతూ అనంతపురం పురావస్తు ప్రదర్శనశాఖలో పనిచేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వి మహేంద్ర నాయుడు టెక్నికల్ అసిస్టెంట్ ,ఎం .గంగా నరేష్ బాబు టైపిస్ట్ ,శ్వేత వాహన ,అనిల్ కుమార్, శ్రీనివాసులు జీఎస్టీ డిపార్ట్మెంట్ , ఎస్ కృష్ణమోహన్ ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ ,పాల్ జిల్లా ఆడిటర్ ,బాలస్వామి పాలిటెక్నికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ,రవీంద్ర మెడికల్ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జడ్పీ సీఈఓగా జి శివశంకర్ నియామకం

**అనంతపురం , అర్బన్ జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఉమ్మడి జిల్లాలో జడ్పీ సీఈవో గా జి శివశంకర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పనిచేసిన రామచంద్రారెడ్డిని గత నెల ఆకస్మికంగా బదిలీ చేశారు. ఇంచార్జ్ సీఈఓ గా వెంకటసుబ్బయ్య వ్యవహరించారు. సత్యసాయి జిల్లా ధర్మవరంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న శివశంకర్ ను తాజా బదిలీల్లో భాగంగా అనంతపురం సీఈఓ గా నియమించారు.

# కర్నూలు జిల్లాలో రైతులకు 90 శాతం సబ్సిడీ పైన అవసరమైన మేరకు నాణ్యమైన ప్రామాణికత కలిగిన విత్తనాలు సరఫరా చేయాలి.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శికే జగన్నాథం







**కర్నూల్ ప్రతినిధి జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కే జగన్నాథం మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై చాలా రోజులైనా ఇంతవరకు ప్రభుత్వము రైతులకు సరిపడినన్ని విత్తనాలు ఇవ్వడం లేదు వేరుశనగ కందిలాంటి విత్తనాలు కేవలం 40% సబ్సిడీపై ఇస్తున్నారు అవి కూడా సరిపోయిననివ్వడం లేదు ఈ సంవత్సరం నాణ్యతలేని నాసిరకం విత్తనాలు విత్తనాలను వ్యాపారస్తులు ప్రభుత్వానికి సరఫరా చేశారు వాటిని గమనించకుండా ప్రభుత్వం కొనుగోలు చేసింది దీనివలన ప్రభుత్వానికి రైతులకు కూడా నష్టము కావున వ్యవసాయ అధికారుల యొక్క పని విధానం సరిగా లేదు అంతేకాక ఇతర జిల్లాల నుండి కర్నూలు జిల్లాకు లూజు విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు చాలా వస్తున్నాయి వీటిని అరికట్టడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఇస్తానని ఇవ్వలేదు సీజన్ ప్రారంభమైనది కావున తక్షణమే అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలి బ్యాంకులు రైతులకు క్రాప్ లోన్స్ ఇచ్చే ప్రక్రియను ప్రారంభించలేదు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాలి రైతులకు వ్యవసాయానికి పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాలి కావున అశాస్త్రీయంగా ఉన్నటువంటి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ సమంజసమైనది కాదు శాస్త్రీయ పద్ధతుల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా క్రాప్ లోన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డులు ఇస్తూ వాటితోపాటు పంట రుణాలు సబ్సిడీ విత్తనాలు ఇతర రకాలైన సంక్షేమ కార్యక్రమాలు కౌలు రైతులు కు కూడా అమలు పరచాలి అంతేగాక కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు నామమాత్రంగా మద్దతు ధరలు పెంచారు ఇది ఏమాత్రం సరిపోదు పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా పెరిగిన ధరల కనుగుణంగా రైతుల యొక్క పెరిగిన జీవన వ్యయానికి కనుగుణంగా మద్దతు ధరలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రైతులు బయట విత్తనాలు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు కావున రైతులు యొక్క ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి గమనించడం లేదు ఎన్నికల్లో అధికారంలోనికి రాకముందు రైతు ప్రభుత్వమని రైతు రాజ్యం తెస్తామని రైతు పక్షాన ఉంటామని పదేపదే చెప్పి చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు రైతులను పూర్తిగా మరచిపోయాడు కావున తక్షణమే రైతుల సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న సిపిఐ నాయకులు మహిళా సమాఖ్య నాయకులు శాఖ కార్యదర్శి రబియా విజయ భీముడు మునెమ్మ కోటమ్మ చాంద్ బుడ్డల బువ్వమ్మ జ్యోతి వీరయ్య తదితరులు పాల్గొన్నారు .

# దర్జాగా ప్రభుత్వ భూమి ప్రవేట్ వ్యక్తులు కబ్జా

**అక్రమ రిజిస్ట్రేషన్లు తో బెదిరింపులు**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా..**

**ఆర్డీవో మౌనం వెనుక ఆంతర్యమేమిటో**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు ..**

**అధికారులపై చర్యలు తీసుకోండి**

**ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య అధ్యక్షుడు మద్దెలచెరువు**



**అనంతపురం, బుక్కరాయసముద్రం జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలను భేఖాతరు చేసిన అనంతపురం ఆర్డీవో, బుక్కరాయసముద్రం తాసిల్దార్ లపై చర్యలు తీసుకోవాలని మద్దెల చెరువు మల్లీ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దెలచెరువు మల్లి జిల్లా రెవెన్యూ అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మద్దెల చెరువు మల్లి మాట్లాడుతూ బుక్కరాయ సముద్రం గ్రామ సర్వే నెం. 51/5 లో ని 3.96 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అందులో 3 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు ఈ కబ్జా విషయంపై సమగ్ర విచారణ జరిపి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయవలసిందిగా గత నెల 6 వతేదిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చి నెల దాటిపోయినప్పటికీ కూడా నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సంబంధిత అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఆర్డీవో గతం లో ఓ ప్రైవేటు భూమి విషయంలో కొందరు వ్యక్తులు గుడిసెలు వేశారని ఫిర్యాదు రావడం తో వందలాది మంది పోలీసులు, స్పెషల్ పార్టీ వారిని తీసుకెళ్లి గుడిసెలను ఖాళీ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. అయితే కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురై అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్నప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా ఆర్డీవో మౌనం వెనుక ఆంతర్యమేమిటో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు కేటాయించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు

# తన్మయి హత్యా నిందితులను కఠినంగా శిక్షించాలి

**నిర్లక్ష్యం చేసిన 1 టౌన్ పోలీసులపై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద రాస్తారోకో**

**విద్యార్థినిలు మహిళలపై అత్యాచారాలు హత్యలు అమానుషం**

**సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి**




**అనంతపురం అర్బ జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నగరంలోని రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థిని గిరిజన తన్మయి హత్య, రామగిరిలో దళిత మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో నిందితులను శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని టవర్‌క్లాక్ సర్కిల్‌లో రాస్తా రోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై సిపిఎం నాయకులు, కార్యకర్తలు బైటాయించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ట్రాఫిక్ పోలీసులు నాయకులను ఆందోళన విరమించాలని కోరారు. ఇద్దరు విద్యార్థినిలపై అత్యాచారం, హత్య జరిగితే పోలీసు యంత్రాంగం ఏమైందంటూ నిలదీశారు. ఈ క్రమంలో పోలీసులకు సిపిఎం నాయకులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడటంతో సిఐ వెంకటేష్ నాయక్ సమస్య గుర్తించి ఆందోళన విరమించాలని నాయకులను సూచించారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వరుసగా విద్యార్థినిలపై జరిగిన ఘటన కలిచి వేస్తోందన్నారు. రామగిరి మండలం, ఏడు గుర్రాలపల్లి గ్రామంలో మైనర్ దళిత బాలికను దుండగులు బెదిరించి, వీడియోలు చిత్రించి 6 నెలలుగా 14 మంది అత్యాచారం చేసి బాలిక జీవితాన్ని నాశనం చేశారన్నారు. అది మరకముందే రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని ప్రేమ పేరుతో నీచుడు పిలుచుకుని వెళ్లి అతి కిరాతకంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్రహింసలకు గురి చేసి బీర్ బాటిల్‌తో దాడి చేసి హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో విద్యార్థిని ని వంచించి ఇలా హత్య చేయడం దారుణంగా ఉందన్నారు. విద్యార్థిని తల్లి తండ్రులు 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో తమ కుమార్తె కనిపించడం లేదని అనుమానితులను విచారించాలని ఫిర్యాదు చేస్తే నామ మాత్రపు చర్యలతో నిర్లక్ష్యగా వ్యవహరించారని మండిపడ్డారు. రామగిరి ఘటనలోనూ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని 6 నెలలుగా మైనర్ బాలిక అత్యాచారానికి గురై చిత్రహింసలకు గురైందన్నారు. బాలిక తల్లి మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో గ్రామం వదిలి వెళ్లిపోవాలంటూ నిందితులు బెదిరింపులకు పాల్పడం చూస్తే పోలీసులు వారికి సపోర్టుగా ఉన్నారన్న విషయం తెలుస్తోందన్నారు. ఎవరిని రక్షించడా৹కి ఇలా మెతక వైఖరి ప్రదరిస్తున్నారో పోలీసు యంత్రాంగం సమాజానికి తెలియజెప్పాలన్నారు. నాయకుల కోసం విధులు నిర్వహిస్తున్నారా ప్రజల సంరక్షణ కోసం పని చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. దళిత, గిరిజన విద్యార్థినిలు, మహిళలపై వరుస ఘటనలు జరుగుతుంటే కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వహస్తున్నట్లు ఉందన్నారు. చిలమత్తులలో అత్తా కోడల పై గ్యాంగ్ రేప్ జరిగిందన్నారు. రామగిరిలో మహిళా ఎమ్మెల్యే, ఆ జిల్లాలో మహిళా మంత్రి, మహిళా ఎస్పీ ఉన్నా మైనర్ బాలికకు న్యాయం జరగని దుస్థితి నెలకొందన్నారు. తన్మయి ఘటనలో స్థానిక ఎమ్మెల్యే రూ.లక్ష ఇచ్చి సరిపెట్టినట్లు తెలుస్తోందన్నారు. అమ్మాయి మానం, ప్రాణం రూ.లక్షతో వెలకట్టలేమన్నారు. నిందితులకు శిక్షపడేలా ఎమ్మెల్యేలు, మంత్రులు చర్యలు తీసుకోవాలన్నారు. నిందితుల్లో ఏ రాజకీయ పార్టీ వారు ఉన్నా ఉపేక్షించకూడదని డిమాండ్ చేశారు. తన్మయి హత్య నిందితులను, మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. లేని పక్షంలో పోలీసుల కార్యాలయ వద్ద ఆందోళనలు చేపడతమన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయక৹లు చంద్రశేఖర్‌రెడ్డి, వలి, ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, సిఐటియు నగర అధ్యక్ష৹లు వెంకటనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష৹లు వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లక్ష్మీనరసమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్య వైభోగం

**మెగా యోగాంధ్ర ర్యాలీకి విశేష స్పందన**

**- ప్రతి మనిషి మనసులో యోగా ముద్ర పడాలి**

**- జిల్లాలో 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పాలన్నది లక్ష్యం**

**- అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు శిక్షణ ఇస్తున్నాం**

**- నగరంలో మూడువేల మందితో మెగా యోగాంధ్ర ర్యాలీ**

**- ర్యాలీకి తరలివచ్చిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, యోగా ఔత్సాహికులు**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్9 (రిపబ్లిక్ న్యూస్)** యోగా ఆవశ్యకతను చాటిచెప్పేందుకు నిర్వహిస్తున్న యోగాంధ్ర ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని, జిల్లాలో పది లక్షల మందికి యోగాసనాలు నేర్పేందుకు అయిదువేల మంది ట్రైనర్లతో శిక్షణ ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి, జీవితాంతం యోగా సాధన చేసేలా ప్రజలను ప్రోత్సహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ. అధికారులతో కలిసి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి వడివడిగా అడుగులేస్తూ యోగాసనాల ఉపయోగాలను చాటి చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమాల ద్వారా మన భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేసే గొప్ప ప్రయత్నం జరుగుతోందని. ఇందులో భాగంగా 20వ రోజు యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మెగా యోగా ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశంలో పుట్టిన యోగా నేడు విశ్వవ్యాప్తమవుతోందని, నేడు ఎన్నో దేశాల ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకుంటున్నారన్నారు. గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి పిలుపుతో మన దేశం, మన రాష్ట్రంలో యోగాకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, ప్రతిరోజూ యోగాసనాల అభ్యసన ద్వారా రోగాలు, రుగ్మతలు దరచేరవని పేర్కొన్నారు. రాష్ట్రంలో జూన్ 21 నాటికి కనీసం రెండు కోట్ల మందికి, జిల్లాలో దాదాపు పది లక్షల మందికి యోగాసనాలను నేర్పించేందుకు ప్రతి గ్రామం, పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 5 వేల మంది యోగా ట్రైనర్లతో ప్రజలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. రోజూ వివిధ వర్గాల వారితో.. చిన్నారుల నుంచి సీనియర్ సిటిజన్స్ వరకు అందరికీ యోగాసనాలను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు.

**యోగాసనాలు వేయండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి:**

యోగాసనాలు వేయండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.. అనే నినాదంతో యోగాపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణులతో రూపొందించిన 45 నిమిషాల సరళ యోగా కామన్ ప్రోటోకాల్‌తో యోగాసనాలను నేర్పిస్తున్నట్లు వివరించారు. ఒత్తిడి రహిత జీవిత ప్రయాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్న విషయాన్ని వివరిస్తూ తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో




మీడియా కూడా కీలకపాత్ర పోషిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. అధికారులతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో (1972 టోల్ ఫ్రీ నంబరు) నినాదంతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్ భూతాన్ని సమాజం నుంచి తరిమేసే లక్ష్యంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను అమలుచేస్తున్నామని, డ్రగ్స్ రహిత జిల్లా, రాష్ట్రం లక్ష్యంగా భాగస్వామ్య పక్షాలతో కలిసి కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.యోగా మెగా ర్యాలీ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్స్, యోగా శిక్షణ సంస్థలు, యోగా గురు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# నందిగామ లో యోగాంధ్ర ర్యాలీ

## పాల్గొన్న ఆర్డీఓ. బాలకృష్ణ , తహశీల్దార్ సురేష్ బాబు, యం.పి.డి.ఓ.శ్రీనివాసరావు, ముస్సిపల్ చైర్మన్ కృష్ణ కుమారి, కమీషనర్ రమణ బాబు, యోగ గురూజీ జి. సీతారామ్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** యన్టీఆర్ జిల్లా నందిగామ లో సోమవారం రోజున " యోగాంధ్ర" ర్యాలీ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర మాసంగా ప్రకటించిన సందర్భంగా నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. నందిగామ మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ యోగ సాధకులు స్థానిక సాధారణ ప్రజలతో కలిసి సోమవారం ఉదయం నందిగామ డివిజనల్ అధికారి బాలకృష్ణ , తహశీల్దార్ సురేష్ బాబు, నందిగామ మండలం యం.పి.డి.ఓ.శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ మండవ కృష్ణకుమారి, కమీషనర్ రమణ బాబు, నందిగామ మండలం యోగాంధ్ర కో - ఆర్డినేటర్లు డాక్టర్. కృష్ణ మోహన్, డాక్టర్. కవిత యోగా గురూజీ గాడిపర్తి సీతారామారావు,యస్.కె.కరిముల్ల




ఇతర అధికారుల తో కలిసి అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో "యోగాంధ్ర " ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగ ప్లకార్డులు చేతబూని యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాల తో గాంధీ సెంటర్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందిగామ డివిజినల్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన యోగ నేడు విశ్వ వ్యాప్తమైనదని అన్నారు.నేడు ఎన్నో దేశాలలో ప్రజలు తమ రోజువారీ దిన చర్యలో యోగాను భాగం చేసుకుంటున్నారని అన్నారు. యోగాంధ్ర మాసం సందర్భంగా నందిగామ డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామం, నందిగామ పట్టణం లో ప్రతి రోజు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. యోగ పై సాధారణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, యోగ చేయడం ద్వారా రోగాలు దరి చేరవని మంచి ఆరోగ్యం కోసం అందరూ ప్రతిరోజు యోగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ శ్రీరాములు, ఆర్.ఐ.లావణ్య , సీనియర్ అసిస్టెంట్ వేణు కుమారి, సచివాలయం ఉద్యోగులు,గురవయ్య ,ఇతర మున్సిపల్ అధికారులు, కరీమ్ , స్థానిక ప్రజలు తదితరులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యత నివ్వండి.

## పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపండి.

## జిల్లాలో 130 అర్జీల నమోదు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ.

**విజయవాడ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** ఆర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో ధరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్



కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని, పునరావృతం కాకుండా సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ లక్ష్యం నేరవేర్చాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకుంటారన్నారు. సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు సుదీర ప్రాంతాల నుండి వచ్చి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారని ఎస్ ఇలక్కియ అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 39, పోలీస్ శాఖకు 21, ఎంఎయుడి 26, పౌరసరఫరాలు 6, పంచాయతీరాజ్ 5 హెల్త్ 4, జలవనరులు 3, ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ 3, ఏపిసిపిడిసిఎల్ 3, విద్య 2, ఆర్అండ్‌బి 2, ఆర్‌డబ్ల్యుఎస్ 2, డిఆర్‌డిఏ 2, సర్వే 2, వ్యవసాయం, డ్వామా, ఉపాధిహామి, మార్కెటింగ్, ఏపిఎస్ఆర్‌టిసి, స్కిల్ దవలంప్‌మెంట్, బ్యాంకు రిలెటెండ్, బిసి వెల్ఫేర్, రిజిస్ట్రేషన్, ఎసీ కార్పోరేషన్‌కు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 130 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 32 అర్జీలను స్వయంగాను 96 అర్జీలను అన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. అర్జీల స్వీకరణలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామం లో పార్టీ నాయకులు కొరకొప్పుల యేసుపాదం కుమార్తె వివాహ రెసెప్షన్ కార్యక్రమానికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం తోటరావులపాడు గ్రామం లో గుంటి భాస్కరరావు కుమారుని వివాహానికి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి హాజరై వధూవరులను ఆశీర్వదించి , వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఈనెల 12న విజయవాడలో జాబ్ మేళా..

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.12.06.2025 నాడు విజయవాడ లోని వరుణ్ మోటార్స్ షోరూం నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం తెలియజేసారు.

ఈ జాబ్ మేళాలో, వరుణ్ బజాజ్ ,పద్మజ సుజుకి, వరుణ్ మారుతి, భారత్ బెంజ్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు ఐటిఐ,డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి టెక్,పీజీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జూన్ 12న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా www.ncs.gov.in లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్,PAN మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 9985444333, 9885797222 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# రాజధాని అమరావతి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి..





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గారి ఆదేశానుసారం జూన్ ఆరో తారీఖున సాక్షి ఛానల్ లో ప్రసారమైన అమరావతి మహిళలపై అసభ్య పదజాలంతో దూషించిన సాక్షి టీవీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని



ఏసీపి తిలక్ గారికి, ఆర్డీవో బాలకృష్ణ గారికి, నందిగామ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గారికి, కూటమి నేతలతో భారీ ఎత్తున మహిళలతో కలసి వినతి పత్రం అందజేసిన నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి. ఈ కార్యక్రమంలో భాగంగా మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతి అమరావతి మహిళలపై నిస్సిగ్గుగా దారుణ వాఖ్యలు చేయటం క్షమించరాని నేరమని దానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏరియా వైద్యశాల లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** యన్టీఆర్ జిల్ల నందిగామ ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో నందు ప్రతి నెల 9 వ తారీఖున గర్భిణీ స్త్రీలకు పమ్సా ప్రోగ్రాం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం రోజన గర్భిణీ స్త్రీలకు ఆహారం మరియు పౌష్టికాహార పంపిణీ అందించే ఈ కార్యక్రమం ను వైద్యశాలలో ని డాక్టర్ల తో కలిసి ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు నిర్వహించడం జరిగినది. అంబారుపేట శ్రీ సద్గురు బోదానందస్వామి చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు భోజనం మరియు పౌష్టికాహారం ఏర్పాటు చేయడమైనది. ప్రతినెలా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమము నచ్చి శ్రీ సద్గురు బోదానంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇక నుండి ప్రతి నెల 9 వ తేదీ న పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ బోధనంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, మరియు వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు , సూపరింటెండెంట్ డాక్టర్ . సత్యనారాయణ , సీనియర్ గైనకాలజిస్ట్ లు డాక్టర్.సీతారావమ్మ , డాక్టర్. మాధవిలత, ఇతర వైద్య అధికారులు మరియు హెడ్ నర్సులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు సరస్సును కాలుష్య కోరల్లోంచి కాపాడుకోవాలి

## ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** కొల్లేరు సరస్సును కాలుష్య కోరల్లోంచి కాపాడుకోవాలి అన్నారు ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య. డివిజినల్ అటవీ శాఖ, కృష్ణ, ఏలూరు, గుడివాడ జిల్లాల పంచాయతి రాజ్, మున్సిపల్ అధికారులు, పీసీబీ మెంబర్ సెక్రటరీ శరవణన్ తో కలిసి ఆయన విజయవాడలోని కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల వారు కొల్లేరులో వ్యర్థాలు వేయకుండా, పరిశ్రమ ల నుంచి మురుగు నీరు వదలకుండా ఆయా శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. కొల్లేరు పరీవాహక ప్రాంతాన్ని మ్యాపింగ్ చేయించడంతో పాటు, అధికారుల బృందాన్ని ఆ ప్రాంతానికి పంపి అధ్యయనం చేయాల్సిందిగా ఆదేశించారు. అలానే కొల్లేరులో ఎక్కడెక్కడి నుంచి డ్రెయిన్స్ వచ్చి కలుస్తున్నాయో గుర్తించాలని, తక్షణమే వాటిని శుద్ధి చేయించాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. కొల్లేరు పరీవాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూనే అందుకు సంబంధించిన మెకానిజంతో కాలుష్య వ్యర్థాలను తొలగించమని సూచించారు.

# కుప్పం ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థినులకు ప్రతిష్టాత్మకమైన షైనింగ్ స్టార్ అవార్డ్స్ అందజేసిన మంత్రి, కలెక్టర్.







**కుప్పం టౌన్ జూన్ 9( రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్సరం నుండి ప్రవేశపెట్టిన ప్రతిభా పురస్కారాలకు సంబంధించి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సైనింగ్ స్టార్స్ పేరుతో ఈరోజు చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు ఎమ్మెల్యేలు చేతులు మీదుగా కుప్పం ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల లోని ఓ ఏ గ్రూప్ కు చెందిన. విద్యార్థులు 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించిన ఆర్.లలిత కుమారికి మరియు 1000 మార్కులకు గాను తమను 976 మార్కులు సాధించిన వి.సుష్మితకు షైనింగ్ స్టార్స్ అవార్డు 2025 తో పాటు 20,000 రూపాయల నగదు బహుమతితో పాటు మెడల్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లలోని విద్యార్థులు అసాధారమైన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యున్నతమైన ఫలితాలను సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా వృత్తి విద్యాధికారి, మరియు అధ్యాపకులు జగదీష్ బాబు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా విస్తృత కమిటీ ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ఆర్ షర్మిల రెడ్డి

**కుప్పం నియోజకవర్గ( రిపబ్లిక్ న్యూస్) జూన్ 9** ఈరోజు చిత్తూరు బాన్స్ హెూటల్ నందు జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల గోపి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు



# యోగ ఆంధ్ర,ఆరోగ్య ఆంధ్ర ర్యాలీ

## కార్యక్రమానికి ముఖ్య అతిథులు సర్పంచ్ జయప్ప పంచాయతీ కార్యదర్శి అశ్వత్ నారాయణ, టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్

**శాంతిపురం , (రిపబ్లిక్ న్యూస్) జూన్ 9**
దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోది గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యోగ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం ఆఫీస్ నుండి అంబేద్కర్ సర్కిల్ దగ్గర యోగా ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర అను నినాదాని ప్రజల్లో అవగాహన తీసుకుని వెళ్లే కార్యక్రమాన్ని ర్యాలీగా పట్టణ రోడ్లలో పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జయప్ప పంచాయితీ కార్యదర్శి ఆస్పత్ నారాయణ మరియు టిడిపి వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ ఆశ వర్కర్లు మరియు నర్సులు మరియు ఏఎన్ఎం ఉద్యోగస్తులుఅధికారులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది




## కూటమి ప్రభుత్వ అధికారులు వచ్చిన తర్వాత మహిళలపై అరాచకాలు పెరిగాయని వైయస్సార్సీపి మహిళ విభాగం

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు అరాచకాలు పెరిగిపోయాయని కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వర్దినిటి సుజాత ఆరోపించారు పిఠాపురం మహారాజా కోట ఆవరణలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్దినిటి సుజాత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న గిరిజన బాలిక సాకే తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారని రాష్ట్రంలో రోజుకు ఏదో మూలన మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఈ మీడియా సమావేశంలో పిఠాపురం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మాధవరావు, వర్దినిటి శ్రీను ,రసంశెట్టి భవాని ,అలపి సుధారాణి తదితరులు పాల్గొన్నారు...



## జిల్లా కలెక్టర్ సన్మోహన్ చేతుల మీదగా. ప్రతిభ అవార్డు పురస్కారం

**కాకినాడ జిల్లా ప్రతినిధి. జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
తొండంగి మండలం. ఏ కొత్తపల్లి. గ్రామానికి చెందిన. కాలిపోయిన. గంగాధర్ రావు. కాలి బోయిన. జయలక్ష్మి. దంపతులకు. జన్మించిన. కాలిపోయిన. అలేఖ్య. శారద విద్యా నికేతన్. విద్యాసంస్థల్లో రాత్రులు పగలు కష్టపడి చదవడంతో ఆ సరస్వతీదేవి కటాక్షం వల్ల 600కు. 580 మార్కులు సంపాదించుకోవడంతో. జిల్లా కలెక్టర్. చేతుల మీదగా. ప్రతిభ అవార్డు గ్రహీత. గోల్డ్ మెడల్. సర్టిఫికెట్. క్రైవసం చేసుకోవడం. పట్ల. మంచి తరగతి కుటుంబంలో జన్మించిన. అలేఖ్యను చూసి తల్లిదండ్రులు. ఆనందం వ్యక్తం చేశారు




## అమరావతి ద్రోహి జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్.

### గొల్లపూడిలో సజ్జల రామకృష్ణారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.





**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
అమరావతి ద్రోహి జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్, సజ్జల రామకృష్ణారెడ్డి డౌన్డౌన్ అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు నినాదాలు చేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని వన్ సెంటరులో అమరావతి మహిళలపై జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులను సమర్ధిస్తూ మాట్లాడిన సజ్జల రామకృష్ణారెడ్డి దిష్టిబొమ్మను టిడిపి నాయకులు సోమవారం రాత్రి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి మాటలు ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదన్నారు. ఇటువంటి వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి ఏఎంసి చైర్మన్ నర్రా వాసు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గూడపాటి పద్మశేఖర్, తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు నూతలపాటి వెంకటేశ్వరరావు (నారద) అధ్యక్షులు, బొర్రా తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగదు.

### ఇది యావత్ మహిళా జాతికే అవమానం.

### ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో తెలుగు మహిళల ఫిర్యాదు.






**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)** అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగదని, ఇది యావత్ మహిళా జాతికే అవమానమని తెలుగు మహిళలు పేర్కొన్నారు.మైలవరం నియోజకవర్గం తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలుగా చిత్రీకరిస్తూ, మొత్తం మహిళా జాతిని అవమానపరుస్తూ, తీవ్ర అభ్యంతరకరమైన జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజు, దీన్ని ప్రసారం చేసిన సాక్షి యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలువురు తెలుగు మహిళలు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు చేయటం వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర దాగి ఉందన్నారు. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో మరెవ్వరూ ఇటువంటి వ్యాఖ్యలు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గంలోని తెలుగు మహిళలు అంకెమ్ ఇందిరా ప్రియదర్శిని, చిగురుపాటి లక్ష్మీ, టీ మాధురి, పి ఆనందకీర్తి, వీ.కృష్ణకుమారి, డి.భవాని, ఎస్.నాగమణి, వి.కనకదుర్గ, బి.తిరుపతమ్మ, కే.సత్యవతి, మాధవి మరియు కే యుగంధర్, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాల మంజూరు బిల్లులో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ మున్సిపల్ వర్కర్స్ %AITUC% అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో (ఆప్కాస్) పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు మే నెల లో జీతాలు సగం సగం మాత్రమే పడ్డా యని, పారిశుద్ధ్య కార్మికులను చులకనగా చూస్తూవారికి మస్తర్లు వేయడంలో సచివాలయ హెల్త్ సెక్రటరీ లు, ఇన్స్పెక్టర్ అలసత్వం వహించడం వల్ల, కేవలం వారి నిర్లక్ష్యం వల్ల వారికి జీతాలు తక్కువ పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు మరలా బిల్లు పెట్టినఅది వస్తాయో రాయో సమాచారం కూడా తెలియదని మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రదర్శన చేయవలసి వస్తుందని వస్తుందని, బిల్లులో అలసత్వం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా 12, 14 సర్కిల్లో పనిచేస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీలు , ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుని వారి జీతాల నుండి రికవరీ చేసి కార్మికులకు జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ గా సానిటేషన్ గా పనిచేస్తున్న కార్మికులకు 4 నెలలుగా జీతాలు మంజూరు కాలేదని, జీతాలు సకాలంలో మంజూరు లేక కార్మికులు అప్పులఇబ్బందులకు గురవుతున్నారని, కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ గారి జోక్యం చేసుకొని తక్షణమే స్పందించి వారికి జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పర్మనెంట్ ఎంప్లాయిస్ కి యూనిఫామ్, రైన్ కోట్స్, సబ్బులు, నూనెలు మంజూరు చేయాలని, సర్వీస్ పే స్కేల్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనపల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం అప్పారావు, లండ కావయమ్మ, దుర్గాప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు




## అఖిల భారత హిందీ నాటక పోటీలలో దక్షిణ మధ్య రైల్వే(విజయవాడ)కు మొదటి స్థానం.





కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్) దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ మరోసారి అఖిల భారత హిందీ నాటక పోటీల్లో విజేతగా నిలిచింది.భూసావల్లో జరిగిన అఖిల భారత హిందీ నాటక పోటీలో మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ అవార్డును సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధర్మవీర్ మీనా, నాటక దర్శకునికి అందజేశారు. విజయవాడ డివిజన్కు వరుసగా మూడవ అద్భుతమైన విజయ%శీ%."కపిరాజ్" అనే విజేత నాటకం, రామాయణంలోని బాలి మరియు సుగ్రీవుల ఇతిహాసం నుండి ప్రేరణ పొందింది. కిష్కింధ అడవులలో భావోద్వేగాలతో నిండిన ఈ నాటకం, విధేయత, ద్రోహం, విధి మరియు న్యాయం అనే ఇతివృత్తాలను తెలియజేస్తుంది. విజయవాడ జట్టు ఐదు వ్యక్తిగత కేటగిరీ అవార్డులను ఉత్తమ దర్శకుడు,ఉత్తమ లైటింగ్ఉత్తమ వేదిక సెటప్,ఉత్తమ సంగీతం,ఉత్తమ సౌండ్ ఎఫెక్ట్స్ బహుమతులు పొందింది. దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ మాట్లాడుతూ "ఈ వరుస మూడవ విజయం కేవలం అవార్డు మాత్రమే కాదు - ఇది మన సాంస్కృతిక బలానికి మరియు మన రైల్వే కుటుంబంలో మనం పెంచుకునే అద్భుతమైన ప్రతిభకు చిహ్నం అన్నారు.కపిరాజ్ నాటక బృందానికి అభినందనలు తెలియజేశారు.

## తమకు జీతాలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతి పత్రం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట జ్రూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్( సి హెచ్ సి ) పారిశుద్ధ్య కార్మికులు సోమవారం శివాజీ విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు తాము 6 సంవత్సరాలుగా హాస్పిటల్ లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్నామని, తమకు సకాలంలో జీతాలు వచ్చినా రాకపోయినా అప్పులు చేసి మరి డ్యూటీలు చేస్తున్నామని, తాము ఆర్థికంగా వెనకబడిన పేద కుటుంబాలకు చెందిన వారమని, తమ కుటుంబ సభ్యులందరూ తమ యొక్క జీతం పైనే ఆధారపడి బతుకుతున్నామని మా కుటుంబంలో చాలా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని సకాలంలో జీతాలు వస్తే కానీ తమ యొక్క కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని గత 3 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రస్తుతం జూన్ మాసంలో పాఠశాల ప్రారంభం అవుతున్నాయని మా పిల్లలకు పాఠశాల యూనిఫామ్, పుస్తకాలు కొనలేని పరిస్థితిలో తాము ఉన్నామని తమ కుటుంబాలు గడవటం కష్టంగా ఉందని అప్పులు తెచ్చుకొని కుటుంబాలు గడుపుకుందామన్న బయట అప్పు దొరికే పరిస్థితి కూడా లేదని మాకు రావాల్సిన జీతాలు ఇప్పించాలని అనేకమార్లు ఇదే విషయాన్ని మా హాస్పటల్ సూపర్నెంట్, జిల్లా అధికారులకు ఎన్నోసార్లు చెప్పినప్పటికీ ఉపయోగం లేదని కాబట్టి మా యందు దయచేసి మాకు రావాల్సిన జీతాలు ఇప్పించడమే కాకుండా నెల నెల జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ పారిశుద్ధ్య కార్మికులు సిహెచ్ జయమ్మ, ఎం ఈరమ్మ, ఎస్ త్రివేణి, కె హేమలత, కె కృష్ణ, ఇ.శాంతకుమారి పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఏ 2047 రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు జూమ్ వీడియో కాన్ఫరెన్స్






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం నందిగామ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నాడు స్వర్ణాంధ్ర ఏ 2047 రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబునాయుడు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో పాటు కలసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.

## మాన్యశ్రీ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బౌద్ధ సంగం శుభాకాంక్షలు!

**విజయవాడ 9 జూన్ ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ విజయవాడలోని ప్రధాన కార్యాలయమునందు , BSI & SSD రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం తో బాటు మాల ఉద్యోగ సంఘాల అధ్యక్షులు నూతలపాటి జగదీష్ మరియు మేరిగల వినయ్ కిషోర్,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దళిత బహుజన ఉద్ధారకుడు, మాన్యశ్రీ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కాకినాడ జిల్లా ఎస్పీ

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
కార్యక్రమమునకు 59 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



## యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం




**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతినిత్యం యోగాను ఆచరించడం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగా గురువులు వేదుల ఫణీంద్ర పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 11వ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనం కోసం ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో యోగా భాగం కావాలని అన్నారు. యోగా వలన శరీరం లోని ప్రతి అవయవం చైతన్యవంతం అవుతుందని అన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సులువైన మార్గం యోగా అని ఫణీంద్ర తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఫణీంద్ర ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి సెమీ వెజిటేరియన్ కూడా అవసరమే




**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 9,( రిపబ్లిక్ న్యూస్)**
శాఖాహారం అంటే జంతు కణజాలాన్ని తినకుండా ఉండడమని అయితే పరిమితంగా కూడా వాటిని తీసుకోవడం శారీరక ఆరోగ్యానికి ముఖ్యమని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఫ్లెక్సీటేరియనిజం దినోత్సవం పురస్కరించుకుని జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఫ్లెక్సీటేరియనిజం అంటే సెమీ-వెజిటేరియన్ అన్నారు. సెమీ వెజిటేరియన్ అంటే వారానికి మూడు రోజులు మాంసం లేదా చేపలు తీసుకోవడం మిగతా రోజులు మొక్కల పదార్థాలపై ఆధారపడటం అని అన్నారు. వివిధ దేశాలలో అక్కడి వాతావరణ పరిస్థితిని బట్టి ఆహారపు అలవాట్లు ఉంటాయని అన్నారు. చలి తక్కువగా ఉండే ప్రదేశాలలో మొక్కల ఆధారపదార్థాలను తీసుకుని శక్తిని పొందుతారని అన్నారు. చలి ఎక్కువగా ఉండే ప్రదేశాలలో మాంసాహారాన్ని అధికంగా తీసుకొని శక్తిని పొందుతారని అన్నారు ప్రపంచ జనాభాలో 14 శాతం మంది సెమీ- వెజిటేరియన్ ఆహార పదార్థాలను తీసుకుంటారని డాక్టర్ అడ్డాల తెలిపారు . వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, చింతపల్లి సుబ్బారావు ,ప్రసాద్ నాయుడు, యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు నేత మైలారపు ఆడేళ్లు అంతఃక్రియలు

### ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయకులను పొట్టనపెట్టుకోవడం సరికాదు

### కామ్రేడ్ ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం అదుకునేలా ఒత్తిడి తీసుకొస్తా

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు నేత మైలారపు ఆడేళ్లు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. వారి అంతఃక్రియలు ఆయన స్వగ్రామం అయిన పొచ్చరలో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు అంతఃక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతఃక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యే గా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి గార్లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్రో రైల్ ను మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలి

### రైల్వే సౌకర్యం లేని జిల్లా కేంద్రం సంగారెడ్డి - కోఆర్డినేషన్ అఫ్ డిఫెన్స్ రికగ్నైజ్డ్ అసోసియేషన్ ,జాతీయ ప్రధాన కార్యదర్శిఅజయ్ ,

### - భారత రక్షణ మంత్రిత్వ శాఖ (జెసిఎం) రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి వినతి

**సంగారెడ్డి జిల్లా జూన్10 రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు దాదాపు ?19,579 కోట్లు ఖర్చుతో 86.1 కి.మీ మేర మూడు ప్రధాన కారిడార్లుగా విస్తరించనుంది. గతంలో, అక్టోబర్ 2024లో ఫేజ్ 2%ూ% ప్రాజెక్టు ఇప్పటికే ఆమోదించబడినది మరియు దాని %ణ్రా=% కేంద్రానికి సమర్పించబడింది. ఈ రెండు ప్రాజెక్టులూ హైదరాబాద్‌ను అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాలతో,నగరంగాతీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి.మియాపూర్ నుండి పటాన్‌చేరు వరకు 13.6 కి.మీ కారిడార్ (6స్టేషన్లతో)ఆమోదించబడడం ప్రశంసనీయం.. పటాన్‌చేరు నుండి సంగారెడ్డి (పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్) వరకు విస్తరణలో చేర్చకపోవడం బాధాకరం..%×ణూ% పటాన్‌చేరు %-% ఆసియాలో రెండవ అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా పేరొందింది.. %××ు% హైదరాబాద్ వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థకేంద్ర ప్రభుత్వ సంస్థలు ఓడిఎఫ్ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఉన్నాయి.. పారిశ్రామిక ప్రాంతాలగా వివిధ విద్యాసంస్థలు,సంగారెడ్డిసదాశివపేట జహీరాబాద్, జోగిపేటప్రాంతాలు అభివృద్ధి.చెందుతున్నాయి. సంగారెడ్డి



జిల్లా హెడ్ కోటర్ కావడంతో జిల్లా ప్రధాన కార్యాలయాలు మరియు ఇతర శాఖల కార్యాలయాలు ఉన్నాయి.ఈ ప్రాంతం రోజూ వందలాది ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులు, విద్యార్థులు వంటివారి రాకపోకలతో నిండిపోయి ఉంటుంది. పటాన్‌చేరు నుండి సంగారెడ్డి వరకు సుమారు 21 కి.మీ పొడవున ఉన్న ఈ మార్గానికి ఇప్పటికీ వేగవంతమైన రవాణా వ్యవస్థ లేదు. పూర్తిగా రోడ్డుపై ఆధారపడే రవాణా వ్యవస్థ తీవ్ర ట్రాఫిక్‌తో ఇబ్బందులు కలిగిస్తుంది. సంగారెడ్డి నుండి నగరానికి వచ్చే ప్రయాణ సమయంలో కనీసం 2.5 గంటల నుండి గరిష్ఠంగా 3 గంటల సమయం పడుతోంది. నగరంలో ఏ ఇతర మార్గానికి ఇటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం ఇంకా అభివృద్ధి కానీ ప్రాంతం %Future City%µ కి 39 కి.మీ పొడవున కారిడార్ కు మెట్రో రైల్ మంజూరు చేసి , భారీ ప్రయాణదారులు, పరిశ్రమలు ఉన్న పటాన్‌చేరు నుండి సంగారెడ్డి వరకు 21 కి.మీ విస్తరణను చేర్చడం అత్యవసరం. దీనివల్ల మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు మొత్తం 34.6 కి.మీ మెట్రో మార్గం సిద్ధమవుతుంది, ఇది మెరుగైన ప్రయాణం మరియు పర్యావరణ హిత మార్గంగా నిలుస్తుంది.మెట్రో ఫేజ్ 2ప్రణాళికనుపునఃపరిశీలించి పటాన్‌చేరు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్(సంగారెడ్డి)వరకు 21కి.మీవిస్తరణనుచేర్చగలరు. ఈ విస్తరణ వల్ల ప్రాంతీయపారిశ్రామిక అభివృద్ధికిప్రోత్సాహం లభిస్తుంది.ట్రాఫిక్, మరియు కాలుష్యం తగ్గుతుంది. లక్షలాది కార్మికులు, విద్యార్థులు మరియు ప్రజల ప్రయాణానికి సౌలభ్యం కలుగుతుంది.

# రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలు

- చారిత్రాత్మక ఆలయాల కట్టడాలను కాపాడుకుందాం
- దేవాలయ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు
- ఆలయ ఉద్యోగులకు భక్తుల కానుకలతోనే జీతాలు
- ప్రతి రూపాయి బాధ్యతగా ఖర్చు పెట్టాలి
- ఆళ్లగడ్డ శిల్పాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు
- రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి







**మహానంది, జూన్ 9,(రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే దేవదాయ శాఖ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మహానందీశ్వర స్వామి దేవస్థానంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, భూమి పూజ కార్యక్రమాలు స్థానిక శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగాయి. ముఖ్య అతిధులుగా విచ్చేసిన దేవదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లకు దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, వేద పండితుడు రవిశంకర్ అవధాని బృందం ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు.

ముందుగా స్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల చేతుల మీదుగా మంత్రులకు వేదాశీర్వచనాలు అందించారు. రూ.10.50%ఎ%కోట్లతో నిర్మించనున్న 55 వసతి గృహాల సముదాయానికి భూమి పూజ, భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన రూ. 3.60 కోట్లతో మొదటి దశ రూ. 1.60 కోట్లతో నిర్మించిన డార్మెటరీని, మిగిలిన రూ. 2 కోట్లతో డార్మెటరీ పైన వసతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తమ్మడపల్లి గ్రామంలో మహానందీశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 1 కోటి రూపాయలతో పునర్నిర్మాణ పనులకు భూమి పూజ, రూ.75 లక్షల ఏర్పాటుచేసిన స్టెయిన్ లెస్ స్టీల్ క్యూలైన్ పనులను ప్రారంభించారు. రుద్రగుండ పుష్కరిణి పునరుద్ధరణ పనులు కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఆలయంలోకి వచ్చేటువంటి భక్తులకు మా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. త్వరలో అన్ని ప్రముఖ దేవాలయాల్లో అన్నదానం ఏర్పాట్లకు ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందన్నారు. దేవదాయ శాఖలో ఉన్నటువంటి అర్చకులు దగ్గర నుంచి ప్రతి ఉద్యోగస్తునికి ఇచ్చే జీతాలు రాష్ట్ర ఖజానా నుంచి ఇవ్వడం లేదని, మొత్తం డబ్బు భక్తులు ఇచ్చేటువంటి హుండీ కానుకలు, స్వామి వారి నిధులనుంచి మాత్రం ఇస్తున్నామన్నారు. కాబట్టి ప్రతి రూపాయి చాలా బాధ్యతయుతంగా ఉపయోగించడం జరుగుతుందని చెప్పారు. నంద్యాల జిల్లాలో ఉన్న ప్రముఖమైన ఆలయాల్లో రాతి కట్టడాలు ఉండేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే చారిత్రాత్మక కట్టడాలు సంపదను కాపాడుకునేందుకు వందల సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్తో మమేకమై శ్రీకాళహస్తి, విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం, సింహాచల ఆలయం అభివృద్ధి పనులు పూర్తి చేశామని చెప్పారు. ప్రస్తుతం శ్రీశైలంలో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లో దేవదాయ సంబంధించిన ఆస్తులు ఉంటే వాటిని పక్కా లీజలు ద్వారా ఓపెన్ ఆప్షన్ మార్గంలో లీజుకి ఇస్తామే తప్ప... అమ్మకాలు ముమ్మాటికీ లేవని స్పష్టం చేశారు. ఆస్తులు అన్ని దేవుడి పేరు పైనే ఉంటాయనీ, జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒక కమిటీ ఉంటుందని, కలెక్టర్ చైర్మన్ గా ఒక కమిటీ ఉందన్నారు. ప్రతి నెలకు ఒకసారి జిల్లా కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులతో మీటింగ్ పెట్టవలసి ఉంటుందని అన్నారు. ఎక్కడ కూడా దేవాదాయ శాఖ కు సంబంధించిన భూములు అన్యక్రాంతం కాకుండా చూస్తామని, విదేశాలలో కట్టే ప్రతి ఆలయాల్లో రాతిని, గ్రానైట్ ను ఆళ్లగడ్డ నుంచి విదేశాలకు తరలిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మహానంది ఆలయాన్ని పునరుద్ధరణ చేసేందుకు సంప్రదింపులు చేస్తామని తెలిపారు. నంద్యాల జిల్లా కి సంబందించి దేవాదాయ శాఖ దగ్గర మొత్తం 200 ఆలయాలు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని,, సిక్స్ ఏ, సిక్స్ బి, సిక్స్ సి, సిక్స్ డి కింద ఏడు కోట్ల 34 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసామని అన్నారు ఆలయాల పునరుద్ధరణ కొరకు. వేద పండితులకు సంభావన కింద నెలకు 3000 రూపాయలు ఇస్తున్నామని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల హామీల్లో తెలిపిన విధంగా అర్చకుల వేతనాలు పెంచాము అని చెప్పారు. మరో రెండు మాసాల్లో మహానందిని పరిశీలన కోసం వస్తామని, అభివృద్ధి పనులపై మరోసారి పర్యవేక్షిస్తానన్నారు. క్షేత్రానికి మరింత ప్రాధాన్యం కల్పిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ కట్టుబడి ఉందని మంత్రి ఆనం తెలిపారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహానంది క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి దీటుగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామని అన్నారు. మహానంది క్షేత్ర అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులను విడుదల చేయాలని మంత్రి ఆనం నారాయణ రెడ్డిని ఎమ్మెల్యే బుడ్డా విన్నవించగా నిధుల మంజూరులో ఖచ్చితంగా ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్, రాష్ట్ర దేవదాయ శాఖ ఎస్ఈ సతీష్, డిఈ శ్రీనివాస ప్రసాద్, పాల్గొన్నారు, ఏ ఎస్ పి మందా జావళి ఆధ్వర్యంలో ఎస్సై రామ్మోహన్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న .బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి కి ఆహ్వానం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్ హైదరాబాదులో నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్ కుమార్,మాజీ సర్పంచ్ పండరి, నాయకులు నరసింహ గౌడ్, రాములు, బాలచందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు సేవలందిస్తున్న జీఎంఆర్ ఫౌండేషన్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం నాగదర్ గ్రామానికి చెందిన వడ్డే నాగమ్మ గారు ఇటీవల మరణించిన విషయం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఆయన స్పందించి జీఎంఆర్ ఫౌండేషన్ తరఫున బాధిత కుటుంబానికి దినసరి అవసరాల సరుకులను అందజేయించారు.ఈ కార్యక్రమంలో కృష్ణపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, జీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్, ఆర్.ఎం.పి రమేష్, నారాయణఖేడ్ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే లక్ష్మయ్య, వడ్డే వింకయ్య, కుశయ్య, చిన్న మొగులయ్య తదితరులు ఉన్నారు

## మాన్యశ్రీ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపిన డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ!




**అమరావతి 10 జూన్ ( రిపబ్లిక్ న్యూస్ ):**

ఈ రోజు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా %్రా×(దీూ%) ప్రధాన కార్యాలయంలో, భీమవరం నుండి, డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కోన జోసెఫ్, అడ్వకేట్ టి.ఈ ప్రశాంత్, కేశిరాజు, చిట్టి బాబు తదితర నాయకులు,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (%దీూ%) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దళిత పీడిత జన ఉద్ధారకుడు మాన్యశ్రీ డాక్టర్.ఉప్పులేటి దేవి ప్రసాద్ %×=ూ ౯ు% గారిని మర్యాదపూర్వకంగా కలిసి అతన్ని రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా ( భీమారావు అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకొబడ్డనందుకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం

### అవార్డ్స్ పొందిన విద్యార్థులకు రూ.20 వేల నగదు, మెడల్స్, మొమెంటోల బహూకరణ

### విద్యార్థులు సోషల్ మీడియా, డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకోవద్దు -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**శ్రీ సత్య సాయి, కొత్తచెరువు, జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ )**

సోషల్ మీడియా మాయలో పడి విద్యార్థులు వారి విలువైన సమయాన్ని వృధా చేయవద్దని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ విద్యార్థులకు పిలుపునిచ్చారుసోమవారం జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కొత్తచెరువు ధర్మవరం రోడ్డు లో ఉన్న మైలేపల్లి శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 – 2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అధ్యధిక మార్కులు సాధించిన జిల్లాకు చెందినవిద్యార్థుల కు సైనింగ్ స్టార్స్ – 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డ్స్ పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందిస్తున్నారన్నారు. షైనింగ్ స్టార్ కార్యక్రమం ప్రతి ఏడాది కొనసాగుతుందని, ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.20 వేలు నగదు బహుమతి తో పాటు మెడల్స్, మొమెంటో లు అందించమన్నారు . విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం పెంచడానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ఆధ్వర్యంలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.పాఠశాలల యాజమాన్యాలు యోగాంధ్ర కార్యక్రమం ద్వారా విద్యార్థులకు యోగా అభ్యాసనాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరమై ఉన్నత ర్యాంకులను సంపాదించగలరని సూచించారు.నాగరిక ప్రపంచంలో సోషల్ మీడియా ఉచ్చులో చిక్కుకుపోయామని, డ్రగ్స్ మహమ్మారి కాటేస్తున్నదన్నారు. విద్యాలోకం చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి , ఇంటర్మీడియట్ విద్యా చాలా ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించేలా 10వ తరగతి , ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమంతో నగదు బహుమతి అందించి తోడ్పాటు అందిస్తున్నదన్నారు. షైనింగ్ స్టార్ అవార్డ్ లు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు. 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తే ఇంటర్మీడియట్ లో మంచి కోర్సులు చదవచ్చని, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధిస్తే తదుపరి డాక్టర్లు, ఇంజినీర్లు వంటి మంచి కోర్సు లలో రాణించవచ్చన్నారు. మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడండి లక్ష్యాలను సాధించండి, పెద్దలను గౌరవించండి, ఎవరితో మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం,38 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు, పదోతరగతి 187 విద్యార్థులకు, ఒక్కొక్క విద్యార్థికి 20 వేల రూపాయల చెక్కు, ప్రశంసా పత్రం. పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప, ఇంటర్మీడియట్ అధికారి దేవరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూల పెద్దమ్మ దేవర వేడుకలు...




నంద్యాల క్రైం, జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్): మూల పెద్దమ్మ దేవర వేడుకలు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సోమవారం డబ్ల్యూ.గోవిందిన్నె పెద్దమ్మ జాతర ముగిసినది.భక్తులు పెద్ద సంఖ్యలో జాతరకు వచ్చారు. సుమారు 60 వేల మంది భక్తులు మూల పెద్దమ్మను దర్శించుకున్నారు,శాంతిభద్రతలపరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. డ్రోన్లు సీసీ కెమెరాల ద్వారా ప్రతి చోట పరిశీలన చేపట్టి డేగ కన్నుతో భద్రతా చర్యలు చేపట్టారు. సిబ్బంది, గ్రామ ప్రజల సహకారంతో పెద్దమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో ముగిసిందని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ తెలిపారు.

## భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు



**మహానంది, జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్):** మహానందిలో సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇన్ స్పెక్టర్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, నాగేశ్వర శర్మ ,హనుమంతు శర్మ,అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ ప్రతినిధి జూన్ 09(రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర రోడ్డు , రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి , వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసారు...ఈ సందర్భంగా జిల్లాలోని రోడ్ల పై కేంద్ర మంత్రి గడ్కరితో చర్చించిన ఎం.పి నాగరాజు , కర్నూలు నుంచి బళ్ళారి కి జాతీయ రహదారిని నిర్మించాలని కోరారు. .

## సాక్షి పత్రికా కార్యాలయాలపై దాడులు తగవు

### - ఏపీయూడబ్ల్యూజే.

**అమరావతి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సాక్షి కార్యాలయాలపై అధికారపార్టీ కార్యకర్తలు దాడులు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఖండించింది. ఆమేరకు ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అధికారపార్టీ కార్యకర్తలు సాక్షి కార్యాలయాలపై దాడులు చేసి బోర్డులపై సాక్షి అక్షరాలను తొలగించడం , పత్రిక ప్రతులను దగ్ధం చేయడం వంటి చర్యలకు పాల్పడటం దిగ్భ్రాంతి కలిగించిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జూన్ 6 వ తేదీన సాక్షి టీవీలో జరిగిన ఒక లైవ్ షోలో అమరావతి మహిళలను కించపరుస్తూ ఒక పాత్రికేయుడు చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయి. వ్యాఖ్యలు పాత్రికేయ విలువలను దెబ్బ తీసేవిగానూ , సభ్యసమాజం సిగ్గు పడేవిగానూ ఉన్నాయి. సీనియర్ పాత్రికేయుడైన షో నిర్వాహకుడు ఆ వ్యాఖ్యలను వెంటనే ఖండించక పోవడంతో రాష్ట్రంలో మహిళల్లో సహజంగానే ఆగ్రహావేశాలు, భావోద్వేగాలు వెల్లువెత్తాయి" అని యూనియన్ నాయకులు తమ ప్రకటనలో అభిప్రాయపడ్డారు.పాత్రికేయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై పలుచోట్ల పౌరులు ఫిర్యాదులు చేయగా కేసులు నమోదయ్యాయి. వాటిపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో అధికారపార్టీ కార్యకర్తలు సాక్షి కార్యాలయాలపై దాడులకు పూనుకోవడం గర్హనీయమని ఎ.పి.యు.డబ్ల్యూ.జే. ఆ ప్రకటనలో ఖండించింది. పత్రికా కార్యాలయాలపై దాడులు చేసే సంస్కృతి పత్రికా స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదమని యూనియన్ నాయకులు అభిప్రాయపడ్డారు.
అధికారపార్టీ నేతలు వెంటనే తమ కార్యకర్తలను అదుపు చేయాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.లైవ్ షో నిర్వాహకుడు, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు తన షోలో జరిగిన సంఘటనకు క్షమాపణ చెప్పినందున , ఆయన సీనియారిటీని, వయసును దృష్టిలో ఉంచుకుని ఆయనపై తదుపరి చర్యలు నిలిపివేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## బనగానపల్లె పట్టణం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె..జున్ 09 (రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల ఆరో తేదీన జరిగిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు డిబెట్ లో మహిళలపై మాట్లాడిన కృష్ణంరాజు మాటలను ఖండించిన సాక్షి మీడియా యాజమాన్యం సాక్షి టీవీ డిబెట్ లో మహిళలపై మాట్లాడిన కృష్ణంరాజు మాటలను కూడా ఖండించిన వైయస్సార్ పార్టీ నాలుగో స్తంభం అయిన జర్నలిస్ట్ ల పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అప్రజాస్వామికం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతున్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నిన కూడా ప్రజల పక్షాన పోరాటం చేస్తాం,ప్రజల గొంతు వినిపిస్తాం.ప్రభుత్వం ఇలాగే కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.ం

## బనగానపల్లె రైల్వే స్టేషన్ లో దారుణం

### అజాక్స్ కాంక్రీట్ మిషన్ వాహనం ఢీకొని

### కాంట్రాక్టర్ నిమ్మగడ్డ అజయ్(59) ప్రమాదవశాత్తు మృతి



**బనగానపల్లె.. జూన్ 09(రిపబ్లిక్ న్యూస్)**
రైల్వే కాంట్రాక్ట్ పనులు జరుగుతున్న సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ఉండగా, అజాక్స్ కాంక్రీట్ మిషన్ డ్రైవర్ గమనించకుండా వేగంగా వచ్చి కాంట్రాక్టర్ అజయ్ బాబును వెనకవైపు నుండి ఢీ కొనడంతో తీవ్ర గాయాలు, అజయ్ బాబును వెంటనే అక్కడ ఉన్న వారి సిబ్బంది బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స చేస్తున్న సమయంలో కోలుకోలేక మృతి చెందినట్టు డాక్టర్లు వెల్లడించారు. మృతుడు హైదరాబాద్ శ్రీనగర్ కాలనీకి చెందిన నిమ్మగడ్డ అజయ్ బాబుగా గుర్తించారు. ఏ.ఎమ్.బి. ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కంపెనీకి చెందిన ఎమ్.డి. అజయ్ బాబు పనుల నిమిత్తమై వచ్చి తనిఖీ చేసే క్రమంలో ప్రమాదం జరిగినట్లుగా సూపర్వైజర్ తెలిపారు వెనుక నుండి వచ్చిన వాహనము ఢీకొనడంతో తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడు మృతుడు కి ఇద్దరు కుమార్తెలు విషయం తెలుసుకున్న బంధువులు బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చేరారు.






### పురిటి నొప్పులైన,అనారోగ్యంతో నైనా

## అవస్థలు తప్పవు

**పాణ్యం పంచాయతీ రాజ్ శాఖ,ఇంజినీరింగ్ ఉన్న లేనట్లే ?**

**చేతి వాటంగా వ్యవహరిస్తున్నారని, ప్రజలు గుసాగుసలాడుతున్నారు,**

**ఏండ్ల తరబడి ఇక్కడే నాకు ఇద్దరు ఎమ్మెల్యేలు తెలుసు**

**డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సామాజిక ఆరోగ్య కేంద్రం పాణ్యం.**

పాణ్యం,ప్రతినిధి, మే,09,ప్రజా రిపబ్లిక్ న్యూస్ . స్థానిక అయ్యప్ప రెడ్డి కాలనీకి ఆనుకొని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వరకు సిమెంటు రోడ్డు నిర్మాణం చేశారు కానీ సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఇరువైపులా డ్రైన్లు మరిచారు కనీసం రోడ్డు ఇరువైపులా బరం గ్రావెల్ వేయటం మరిచారు. పి.ఆర్ ఇంజనీరు ఏఇ ,భాషా విధులలో ఉన్నట్లా లేనట్టా సొమ్మొకడిది సోకొకడిది. అన్న చందంగా ఉంది. అంబులెన్స్ రోజు రోడ్డు మార్గంలో ప్రయాణం చేయాలంటే సాహసం అనే చెప్పాలి.గర్భవతులు,రోగులు కూడా మోటార్ సైకిల్ పై వస్తూ ఇతర వాహనానికి సైడ్ ఇస్తూ కిందపడిన సంఘటనలు కోకొల్లలు పంచాయతీరాజ్ డిఈ ఒకసారి ఇటువైపు తొంగి చూడండి. ఇలాంటివి చూసినప్పుడైనా కారుణించండి మేడిపండు సామెత గుర్తు తెచ్చుకోవచ్చు. ఇంత దరిద్రమైన అధికారులు ఏ మండలంలో వెతికినా కనపడరు.



## దొంగతనం కేసులో ముద్దాయిలు అరెస్టు



**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని పరిధిలోని పాణ్యం, రేవనూర్, చాగలమర్రి మండలాల్లో, వెస్ట్ గోదావరి జిల్లా, పాలకొల్లు టౌన్, తణుకు రూరల్, కృష్ణ జిల్లా గుడివాడ, నల్గొండ జిల్లాలోని ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఇంటిలోనికి ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసిన వ్యక్తులను పాణ్యం మండలము, సుగాలిమెట్ట గ్రామము సమీపంలో గల ఆంజనేయస్వామి గుడి, కొత్తచెరువు వద్ద సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకొని ఇద్దరి వద్ద నుండి సుమారు 1/4కి.జి బంగారు, ఒక కేజీ వెండి ఆభరణములను, కొంత నగదును సీజ్ చెయ్యడమైనది. పాణ్యం పోలీసు స్టేషన్ కేసులో ముద్దాయిలను అరెస్టు చేశారు. గతంలో ఈ ఇద్దరు ముద్దాయిలు ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, రాజమండ్రి, రాజహేంద్రవరం, విజయవాడ, హైదరాబాద్, గుంటూర్ జిల్లాలలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి దొంగతనము కేసులలో పాల్గొన్నారు. ఈ ముద్దాయిలు గతంలో చేసిన దొంగతములలో రాజమండ్రి సెంట్రల్ జైల్ కు వెళ్ళారు. కట్ట శివశంకర్ సుమారు 20 దొంగతనాలు కేసులు ఉన్నాయి, రెండవ వ్యక్తి కోరాడ వెంటేశ్వర రావు పై సుమారు 40 దొంగతనాలు కేసులు ఉన్నాయి.

## సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖల మంత్రి టీజీ భరత్**

**కర్నూలు నియోజకవర్గ దార్శనికత కార్యాచరణ కార్యాలయం ప్రారంభం**




**కర్నూలు, ప్రతినిధి జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్ )**
సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు.కమిషనర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్దా కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర %-% 2047 అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# హిందువులకే శ్మశాన స్థలం కేటాయించాలి

### విహెచ్ పి ఆధ్వర్యంలో చెట్నిహల్లి నుంచి బిసిలు వెయ్యి మందికి పైగా పాదయాత్ర

### శ్మశాన స్థలం అక్కడే ఉండాలని, ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని డిమాండ్ - రెవెన్యూ రికార్డుల్లో రస్తా పోరంబోకు గా మార్పు

**మంత్రాలయం,:: - ప్రతినిధి జూన్ 9( రిపబ్లిక్ న్యూస్ )**
మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో శ్మశాన వాటిక సమస్య పై విహెచ్ పి ఆధ్వర్యంలో గంగుల మల్లికార్జున, కురువ శివలింగప్ప, బోయ హనుమేష్, బెస్త తిక్కస్వామి, బెస్త కుమార స్వామిలచే ఏర్పడిన యూత్ కమిటీ నేతృత్వంలో బిసి లు పోరుబాట పట్టారు. సోమవారం విశ్వ హిందూ పరిషత్ సభ్యులతో కలిసి సుమారు వెయ్యి మందికి పైగా చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరూ మహిళలతో చెట్నిహల్లి గ్రామం నుంచి పాదయాత్రతో రాఘవేంద్ర సర్కిల్ మీదుగా తహసీల్దార్ వరకు ర్యాలీ చేపట్టి తహసీల్దార్ రవికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 వందల ఏళ్లుగా గ్రామ పరిధిలో గల సర్వే నెంబరు 113లో 3.83 ఎకరాల భూమిని, సర్వే నెంబరు 114 ఎ లోని 1.02 ఎకరాల భూమిని శ్మశాన వాటిక గా వాడుతున్నామని గతంలోని రెవెన్యూ రికార్డుల్లో కూడా సంబంధిత సర్వే నెంబర్లు శ్మశాన వాటిక గా ఉందని, దాన్ని రెవెన్యూ అధికారులు మధ్యలో అడంగల్ లో రస్తా పోరంబోకు గా మార్చారని తెలిపారు. బిసి ఎవరు చనిపోయినా అదే సర్వే నెంబరులో పూడ్చుతున్నామని





చెప్పారు. గత ప్రభుత్వంలో అదే సర్వే నెంబర్ లో ఎస్సీలైన మాదిగ కులస్థులకు రెవెన్యూ అధికారులు ఎవరి అభిప్రాయాలు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా ఇంటి పట్టాలు మంజూరు చేసి తప్పు చేశారని విమర్శించారు. ప్రస్తుతం ఎస్సీలు తమ ఇళ్ల ముందు మృతి చెందిన వారిని ఖననం చేయొద్దని ఆందోళనలతో గొడవలకు దిగుతున్నారని పేర్కొన్నారు. చివరికి మా గ్రామ పెద్దలు 50 మంది పై అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శ్మశాన స్థలాన్ని వదిలేదే లేదని, ఎస్సీలకు ఇచ్చిన ఇంటి పట్టాలను రద్దు చేసి వేరే చోటుకు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై విశ్వ హిందూ పరిషత్ ఆదోని జిల్లా కార్యదర్శి హనుమంత రెడ్డి, జిల్లా ప్రచార ప్రముఖ్ కసిరెడ్డి ఉపేంద్ర రెడ్డి ఇది కేవలం గ్రామ హిందువుల ఆందోళన అని సమస్య పరిష్కరించకుంటే ఆందోళన ఉద్రుతం అవుతుందని తహసీల్దార్ ను హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నందవరం ప్రఖండ కార్యదర్శులు శ్రీ రంగ రవికుమార్ ఖండ్ ఉపాధ్యక్షులు జగదీష్ ఖండ్ గోరక్షక్ ప్రముఖ్ గోవర్ధన్ నాయుడు, నందవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ స్వామి, గవ్వల నారాయణ గ్రామ సర్పంచ్ అంజిని ఉప సర్పంచ్ వీరనాగప్ప ఎంపిటిసి సభ్యులు రామాంజనేయులు మాజీ సర్పంచ్ భర్త గంగుల వెంకటేశ్ మాజీ ఉప సర్పంచ్ అల్లింగప్ప టిడిపి నాయకులు చేపల నాగేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం

### ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప

**అనంతపురము, జూన్ 9 :( రిపబ్లిక్ న్యూస్ ) :**
మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ సంక్షేమ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాయలసీమ జిల్లాల జోనల్ స్థాయి స్పర్శ్ కామన్ సెంటర్స్ ఏర్పాటు పై నిర్వహిస్తున్న 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నాడు ఆర్ డీ టీ ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్లో ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ నుండి రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి వర్చ్యువల్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ మాజీ సైనికులు, సైనిక వితంతువులు, అమర జవాన్ ల కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యలు, పేర్ల సవరణలు తదితర అంశాల సత్వర పరిష్కారం కోసం కేంద్రీయ సైనిక్ బోర్డు ఏర్పాటు చేసిన స్పర్శ్ వెబ్ అప్ నిర్వహణపై రాష్ట్రంలో ప్రతి జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి కార్యాలయాల్లో కేంద్రీయ సైనిక్ బోర్డు, రాష్ట్ర సైనిక్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని దశల




వారిగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యకరామాన్ని రాయల సీమ జిల్లాల జోన్ నుండి మొదలుపెట్టి , ట్రైనింగ్ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ను డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి అభినందించారు. స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణకోసం రాయలసీమ జిల్లాలలో ఒక్కో జిల్లా నుండి ఇద్దరు చొప్పున మాజీ సైనికులను ఎంపిక చేసి 4 రోజుల పాటు రెసిడెన్షియల్ ట్రైనింగ్ ను ఆర్ డీ టీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ కోరారు. డైరెక్టరు కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కెప్టెన్ డాక్టర్ సత్యప్రసాద్ వర్చ్యువల్ గా విజయవాడ నుండి పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభం అనంతరం, ఉమ్మడి అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారానికి స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు సహానుభూతితో పని చేయాలని సూచించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి ఎంతో శ్రద్ద తీసుకుని ఏర్పాటు చేసిన స్పర్శ్ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలపై శ్రద్ధతో అవగాహన పొందాలని, శిక్షణ అనంతరం వారి వారి జిల్లాల్లో మాజీ సైనికులకున్న స్పర్శ్ పెన్షన్ వెబ్ యాప్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రెడ్డి శ్రీనివాస వరప్రసాద్, లక్ష్మణ రావు, రాయల సీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వాహకులు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ లాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో లా అండ్ ఆర్డర్ నిర్వీర్యం

**ఏడాదిలో 188 మందిపై అత్యాచారాలు, 15 హత్యలు**

**పోలీసుల నిర్లక్ష్యంతోనే ఇంటర్ విద్యార్థిని హత్య**

**జిల్లాలో ఏకంగా 72 మహిళల మిస్సింగ్ కేసులు**

**తన్మయి కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మండిపాటు**

**అనంతపురం అర్బన్ జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శాంతిభద్రతలు క్షీణించడంతో నిత్యం ఏదో ఒక చోట మహిళలు, బాలికలు, యువతులపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఏడాది వ్యవధిలో ఏకంగా 188 మందిపై అత్యారాచాలు జరిగాయని, 15 మందిపై అత్యాచారాలు చేసి హత్యలు చేశారన్నారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే అనంతపురం నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య జరిగిందని చెప్పారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్‌లోని చంబల్ లోయ కంటే దారుణంగా ఏపీలో పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలంలో కుటుంబ సభ్యుల సమక్షంలో గ్యాంప్ రేప్ జరిగిందని గుర్తు చేశారు. ఇటీవల రామగిరి మండలంలో 9వ తరగతి చదువుతున్న దళిత బాలికపై సామూహిక అత్యాచారం చేశారని, చివరకు బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు కూడా చేయలేని దారుణ పరిస్థితులు వచ్చాయన్నారు. తాజాగా అనంతపురంలోని రామకృష్ణకాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్యకు గురికావడం బాధాకరమన్నారు. ఈనెల 3వ తేదీన తన్మయి అదృశ్యమైతే కుటుంబ సభ్యులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, చివరకు ఐదు రోజుల తర్వాత విద్యార్థిని శవమై కనిపించిందన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి గాలింపు చర్యలు చేపట్టి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే ఏకంగా 72 మహిళల మిస్సింగ్ కేసులు ఉన్నాయన్నారు. చాలా కేసుల్లో ఫిర్యాదులు తీసుకుని రిజిస్టర్ చేయడానికి కూడా పోలీసులు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు.

## గాడితప్పిన లా అండ్ ఆర్డర్

జిల్లాలో లా అండ్ ఆర్డర్ గాడితప్పిందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జిల్లాలో ఎస్పీ, డీఎస్పీలు చెబితే కింది స్థాయి పోలీసులు వినే పరిస్థితులు లేవన్నారు. నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ఎంపీలు,



టీడీపీ ముఖ్య నాయకులు చెబితేనే పని చేసే పరిస్థితిలో పోలీసులు ఉన్నారని అన్నారు. అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నా పోలీసులకు చీమకుట్టినట్టయినా లేదని తెలిపారు. అర్ధరాత్రి వరకు పోలీస్‌స్టేషన్లలో పంచాయతీలు చేయడానికే పోలీసులు పరిమితం అవుతున్నారని మండిపడ్డారు. డీజీపీ స్థాయి నుంచి ఎస్పీ, డీఎస్పీ వరకు శాంతిభద్రతలపై కనీసం సమీక్షలు చేసిన సందర్భాలు లేవన్నారు. ఎక్కడో ఎవరో సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఇతర జిల్లాలకు వెళ్లి గంటల్లో అరెస్ట్ చేసే పోలీసులు.. అమ్మాయిలు అదృశ్యం అవుతున్నారని చెప్పినా పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు. తన్మయి విషయంలో అనుమానితుడి పేరు చెప్పినా అరెస్ట్ చేయకుండా ఉదాసీనంగా వ్యవహరించారని మండిపడ్డారు. రామగిరి మండలంలో జరిగిన ఘటనలో నిందితులు అధికార పార్టీకి చెందిన వాళ్లేనని తెలిసినా పోలీసులు సరిగా స్పందించలేదన్నారు.

## దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్లు నిర్వీర్యం

ఎస్పీ వద్దకు వెళ్లినా, పోలీస్ స్టేషన్లకు వెళ్లినా తమకు న్యాయం జరగదనే భావనలోకి ప్రజలు వెళ్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో దిశ యాప్, దిశ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తే వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. దీని వల్ల మహిళలు, బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి భయం లేకుండాపోయిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో మహిళల మిస్సింగ్‌పై మాట్లాడిన పవన్ కల్యాణ్.. అధికారంలోకి వచ్చాక ఎన్ని కేసులు ఛేదించగలిగారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలపై కనీసం మీరైనా సమీక్ష చేయండి అని కోరారు. ఇటీవల మహానాడుకు రాలేదని అనంతపురంలో సచివాలయ ఉద్యోగిపై టీడీపీ నాయకులు దుర్భాషలాడారని గుర్తు చేశారు. మూడ్రోజుల క్రితం కార్పొరేటర్ సుశీలమ్మ కుమారుడు చింతకుంట మధుపై టీడీపీ నాయకులు దాడి చేస్తే పోలీసులు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. బాధితుడికి రక్తగాయాలు కాలేదు.. కోర్టు అనుమతి తీసుకుని రిజిస్టర్ చేస్తాం అంటూ పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.

## సిగ్గుపడే పరిస్థితులు మీరే తెచ్చుకోవద్దు

మేం పోలీస్ డిపార్ట్‌మెంట్ అని చెప్పుకునేందుకు సిగ్గుపడే పరిస్థితులను మీరే తెచ్చుకోవద్దని అనంత వెంకటరామిరెడ్డి పోలీసులకు సూచించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు దిగజారొద్దని హితవు పలికారు. డ్యూటీ ఇక్కడ కాకుంటే ఎక్కడైనా చేయొచ్చని తెలిపారు. కానీ చట్టప్రకారం వ్యవహరించాలని సూచించారు. మహిళల ప్రాణానికి, మానానికి భద్రత కల్పించలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. స్టేషన్లకు కొన్ని కేసులు వెళ్తే ఎమ్మెల్యేలు, వారి అనుచరుల వద్దకు వెళ్లాలని పోలీసులే చెబుతున్నారని తెలిపారు. మరీ ఇంతగా దిగజారి ప్రవర్తించాలా? అని ప్రశ్నించారు. "ఎమ్మెల్యేలు శాసిస్తే నాయకులు జిల్లాను వదిలి వెళ్లాలా? రాజకీయ పార్టీల కార్యకలాపాలు ఎమ్మెల్యేలు చెబితే చేసుకోవాలా? పాదయాత్ర చేయాలన్నా ఎమ్మెల్యేల అనుమతి కావాలా? పైగా ధర్నాలు విరమించుకోండి.. పాదయాత్రలో ఇంత మందే ఉండాలి అంటారా? ప్రజాస్వామ్యం ఎక్కడకు వెళ్తోంది? ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఐదేళ్లకోసారి మారుతారు. కానీ మీరు శాశ్వతం. ముందుగా పోలీస్ మాన్యువల్స్‌ను చదువకోండి. అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా వెళ్లండి. అలా కాదని రెడ్‌బుక్ రాజ్యాంగం పాటిస్తే పరిస్థితులు దారుణంగా మారుతాయి" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

## అనంతలో దిగజారుతున్న పరిస్థితి

అనంతపురం నగరం అంటే ప్రశాంతతకు మారుపేరని, కానీ ఇప్పుడు పరిస్థితులు దిగజారుతున్నాయని అనంత తెలిపారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధి, మరో నాయకుడు ఇద్దరూ నేరచరితులేనని.. ఎవరికి వారు కింగ్‌లుగా మారాలనుకుని ఫిర్యాదులు చేసుకుంటున్నారన్నారు. అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోని దుస్థితిలో పోలీస్ డిపార్ట్‌మెంట్ ఉందన్నారు. ఇటీవల అనంతపురం రూరల్ పరిధిలో వైశ్య కమ్యూనిటీ వారికి చెందిన భూమిని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించారని, చివరకు బాధితులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి భరత్ దృష్టికి తీసుకెళ్లిన పరిస్థితి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్ లోపలికి వెళ్లి ధర్నాలు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. నగరంలో మాట్కా విచ్చలవిడిగా సాగుతోందన్నారు. లాడ్జిలు పేకాట క్లబ్బులుగా మారిపోయాయన్నారు. ఇతర జిల్లాల నుంచి ఇక్కడికి పేకాట ఆడేందుకే వస్తున్నారన్నారు. ఎప్పుడైనా మీడియా కథనాలు వస్తే అప్పటికప్పుడు పోలీసులు హడావుడి చేయడం మినహా వాటి కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యమన్నారు. ఇక మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, తెల్లవారుజాము నుంచే షాపులు తెరుస్తున్నారన్నారు. ఇంటర్ చదివే విద్యార్థులు సైతం మద్యం షాపుల వద్ద గదుల్లో కూర్చుని మద్యం సేవిస్తున్నా పట్టించుకునే నాథులు లేరన్నారు. నెల నెలా మామూళ్లు వస్తుండడంతో ఎక్సైజ్, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతోనే ఇదంతా జరుగుతోందని, ప్రతి నెలా రూ.70 వేల వరకు ప్రతి షాప్ నుంచి ముడుపులు వెళ్తున్నాయని ఆరోపించారు.

# నియోజకవర్గాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కార్యాచరణ యూనిట్లు

### - విస్తృత ప్రజా భాగస్వామ్యంతో కీలక ప్రగతి సూచికల్లో పురోగతికి కృషి

### - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
స్వర్ణాంధ్ర 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా నియోజకవర్గాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్లు (సీవీఏపీయూలు) ప్రారంభించారని, ఇది నియోజకవర్గాల అభివృద్ధిలో కీలక మైలురాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక అవసరాలు, అవకాశాలు, రంగాల ప్రాధాన్యతల ఆధారంగా రూపొందించిన నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల అమలుకు ప్రత్యేక యూనిట్లు కృషిచేయడం జరుగుతుందన్నారు. కీలక ప్రగతి సూచికలకు (కేపీఐలు) అనుగుణంగా ప్రగతిని మదించి. లక్ష్యాల సాధన దిశగా అడుగులేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ కార్యాచరణ ప్రణాళిక యూనిట్‌కు స్థానిక శాసనసభ్యులు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారని, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారన్నారు. ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాల్లో అత్యుత్తమ ప్రమాణాలను సాధించడంతో పాటు ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, పౌర కేంద్రీకృత సేవల పంపిణీ, యువత, మహిళా సాధికారత సాధన లక్ష్యంగా దార్శనిక ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. ప్రజా భాగస్వామ్యంతో లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషిచేయనున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటాన్ని నందిగామ సిపియం కార్యాలయానికి బహుకరణగా అందజేసిన సీమాంధ్ర ఎడిటర్ వల్లూరు రవి శేఖర్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 9 (రిపబ్లిక్ న్యూస్)**కమ్యూనిస్టు ఉద్యమాల వేగుచుక్క చిన్నతనం నుంచి ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తూ సిపిఎం పార్టీ బలోపేతంకి కృషిచేసిసిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవల కాలంలో చనిపోయిన కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటాన్ని నందిగామ సిపియం కార్యాలయానికి బహుకరణగా అందజేసిన సీమాంధ్ర ఎడిటర్ వల్లూరు రవి శేఖర్.సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గోపినాయక్, కమిటీ సభ్యులు ఏవి నారాయణ, ఎం. శ్రీనివాస్ లకు కార్యాలయంలో చిత్రపటాన్ని అందజేయడం జరిగింది.



# ఏటా నష్టం...ఎన్నాళ్లీ కష్టం...!

## వేలాది ఎకరాల్లో పంట నష్టం

### - 1122 ఎకరాల్లో అరటి, 20 ఎకరాల్లో బొప్పాయి తోటలు నేలమట్టం

**మహానంది, జూన్ 9, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండలంలో ఆదివారం సాయంత్రం వచ్చిన గాలివాన బీభత్సం సృష్టించింది. ఏడాది పాటు కంటికి రెప్పలా కాపాడుకొని లక్షలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు చేతికి వచ్చే తరుణంలో వాయుదేవుడి ఉగ్రరూపానికి అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒకే రోజు వచ్చిన గాలి ఉగ్రరూపానికి వేలాది ఎకరాల్లో అరటి తోటలు నేలమట్టం కావడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. మహానంది మండలంలో ప్రధానంగా సాగు చేస్తున్న పంటల్లో అరటి ముఖ్యమైనది. ఆదివారం సాయంత్రం వచ్చిన గాలి వాన ఉధృతికి మండలంలో ఒకేరోజు 1122 ఎకరాల్లో అరటి తోటలు, 20 ఎకరాల్లో బొప్పాయి చెట్లు పడిపోయినట్లు ఉద్యాన శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. దీంతో విషయం తెలుసుకున్న ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరెడ్డి, సిబ్బంది సోమవారం అరటి తోటలను పరిశీలించి నష్ట తీవ్రతపై అంచనా వేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు కెసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి సాయంత్రం అరటి తోటలు పరిశీలించి రైతులను పరామర్శించారు. నష్టపరిహారం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.



# షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలి

**విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి**

**విద్యార్థులు ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదు**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**







**అనంతపురం అర్బన్ జూన్ 09 (రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలోని జిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో తమతో పాటు చదువుతున్న ఇతర విద్యార్థులకు కూడా షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. నగరంలోని 3వ రోడ్డులో ఉన్న జిఆర్ ఫంక్షన్ హాల్ (గార్డెన్స్) లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన మొదలవుతున్న ముందు షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకున్నారని, తల్లిదండ్రులు లేకుండా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృక్పథంతో విద్యార్థులు ఉన్నారని, పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి ఈరోజు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారు అనేది కూడా ముఖ్యమని, విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు భవిష్యత్తులో ఏం కావాలి అనుకుంటున్నారో ఆ కలలు నిజమవుతాయన్నారు. డ్రీమ్ వాల్ కు సంబంధించి చాలామంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారి, పోలీస్, ఐపీఎస్ అధికారి, కంపెనీకి సీఈవో కావడం లాంటివి పెట్టారని, పిల్లలు వినూత్నంగా వివిధమైన ఆలోచనలను చేయాలన్నారు. వాస్తవికత, సృజనాత్మకత అనేది చాలా ముఖ్యమని, అందరూ ఒకే బాటలో కాకుండా తమ ప్రత్యేకత ఏంటి అనేది ఆలోచించాలన్నారు. గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించి టీచర్లను పెట్టి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఆడపిల్లలు బాగా చదవాలన్నది ఎమ్మెల్యే గారి ఆలోచన అని అన్నారు. మంత్రి నారా లోకేష్ కొత్త ఆలోచనలతో ఉన్నారని, పాఠశాలల రేషనలైజేషన్ ఎక్సర్సైజ్ పూర్తయిందని, బదిలీలు జరుగుతున్నాయని, డీఎస్సీ పరీక్షలను కూడా ప్రభుత్వ మొదలుపెట్టిందని, అనంతపురం జిల్లాలో పరీక్షల జరుగుతున్నాయని, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో ప్రొడక్టివిటీ, క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ బాగుండాలని చర్యలు తీసుకోవడం జరుగుతోందని, విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. షైనింగ్ స్టార్స్ ఇతర పిల్లలకు ఒక దిక్సూచిగా, గైడింగ్ స్టార్స్ గా ఉండాలన్నారు. ఇప్పుడు టెక్నాలజీ మీ చేతిలో ఉందని, సమయం ఎక్కువగా ఉందని, సమయాన్ని ఏం చేయాలో అర్థం కాక ఫోన్ చూడడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీలు చేయాలని, యోగా చేయాలని, సమయాన్ని దుర్వినియోగం చేసుకోరాదన్నారు. అందరూ దినచర్య, టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని, డాక్యుమెంటరీ లను చూస్తే ఐఏఎస్ అవుతారని, సోషల్ మీడియాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఫాలో కావాలని, ప్రతి ఒక్కరూ తమ డైరెక్షన్ సరిదిద్దుకోవాలని సూచించారు.

### విద్యార్థులు ఎవరూ ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదు

ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటున్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందని, తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు పోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కింద సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కేఎల్ఎన్.మూర్తి, కురబ సంఘం డైరెక్టర్ కాటమయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# కలెక్టరేట్ కార్యాలయం సాక్షిగా

## భూముల రికార్డులు తారుమారుకు యత్నం

**రెవెన్యూ అధికారుల పై కలెక్టర్ సారూ కాస్త కన్ను వేయరూ -భూమిని కాజేసేందుకు వైసిపి 'గద్దల 'పన్నాగం**

**అనంతపురం, బుక్కరాయసముద్రం క్రైమ్ జూన్ 9 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నియోజకవర్గంలో గత వైసిపి నాయకులు రెవిన్యూ ఉన్నతాధికారులతో కుమ్మక్కై అధిక మొత్తంలో ముడుపులు తీసుకొని దాదాపుగా 5.11 ఎకరాల భూములు కాజేసేందుకు కుట్ర పన్నారు. బుక్కరాయసముద్రం మండలం లోని పసులూరు గ్రామం పంచాయితీలో ఉన్న సిద్ధరాంపురం పొలం సర్వేనెంబర్ 341/4 లోని 5.11 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని 1957 సంవత్సరం లో పిట్టు నారాయణరెడ్డి కి ప్రభుత్వండిఫారం పట్టా ఇచ్చింది. దాదాపుగా 58 సంవత్సరాలుగా సాగులో ఉన్నారు. భూమి రికార్డులు సైతం తన తండ్రి పిట్టు నారాయణరెడ్డి పేరు మీద, తన తమ్ముడు రాజనారాయణ రెడ్డి పేరు మీద 1బి, అడంగల్, వెబ్ ల్యాండ్ లో రికార్డులు కలవు. అనుభవంలో ఉన్న భూమిపై వైసీపీ గద్దలు కన్నేసారు. వీటికి తోడు ఎలాగైనా 5.11 ఎకరాల భూమిని కాజేయాలనే కుట్రలో భాగంగానే ఒక వ్యక్తి ముఖ్య వ్యక్తి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఆ కుట్రలో భాగంగానే మండల తాసిల్దార్ ,ఆర్డీవో ఆఫీసర్, కలెక్టరేట్లోని రెవిన్యూ ఉన్నత అధికారుల దృష్టికి వచ్చింది. అయితే రెవెన్యూ అధికారులు సదరు భూమిని చూడకుండా భూమిలోకి ప్రవేశించకుండా కేవలం ఆఫీసు పరిధిలో కూర్చొని అనధికార రిపోర్టు తయారుచేసి గత వైసిపి ప్రభుత్వం రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులు తప్పుడు రికార్డును తయారు చేసి వాటిని తహసిల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయానికి , కలెక్టరేట్లోని డిఆర్ఓ కార్యాలయానికి పంపించి డి పట్టాదారు వారసులైన రాజనారాయణ రెడ్డిని, రామకృష్ణారెడ్డిని భయాందోళనకు గురి చేస్తూ రికార్డులను మారుస్తామని భయాందోళనకు గురిచేసి వెంట వెంటనే నోటీసులను ఇస్తూ ఫిర్యాదు లేకుండా తప్పుడు అడ్రస్ తో ఉన్నటువంటి ఉన్న ఫిర్యాదుదారు నాగేంద్రమ్మ పేరు మీద నోటీసులు పంపిస్తూ అసైన్ దారులకు వారి వారసులకు నాకు భయాందోళనకు గురి చేస్తున్నారు. చుక్కల భూమిని కాజేయాలని ఉద్దేశంతో భయాందోళనకు గురి చేస్తున్నారు. రకరకాల జడ్జిమెంట్లు ఇస్తూ డి ఆర్ ఓ ఆఫీస్ నుంచి తహసిల్దార్ ఆర్డీవో ఆఫీస్ లకు లేఖలు పంపుతున్నారు. ఇదంతా కేవలం భూమిని కాజేసేందుకు కుట్ర పన్నారు అని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమకు ఇబ్బంది పెడుతూ రికార్డులు తారుమారు చేసినటువంటి అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు అర్జీని అందజేయడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఉన్నతాధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



జాయిన్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కు సమస్యను వివరిస్తున్న రామకృష్ణారెడ్డి










### చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఉద్యోగుల ట్రాన్స్ఫర్ విషయంలో ఆన్లైన్ సిస్టంలో "ఇన్ -అవుట్" చూపించే విధంగా చర్యలు చేపట్టాలి :జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఏఐటీయూసీ వినతి!




**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 10 జూన్ ( రిపబ్లిక్ న్యూస్ ):** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య ఉద్యోగుల ట్రాన్స్ఫర్ విషయంలో ఆన్లైన్ సిస్టం లో ఇన్ అండ్ అవుట్ చూపించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఏఐటియుసి నాయకత్వంలో చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి మేడం గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది

ఈ సందర్భంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే వెంకటేష్ ,ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి చంద్ర, లు మాట్లాడుతూ గతంలో ఉన్న టి డి పి ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ,చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని 33 సంవత్సరాల కు అపోలో సంస్థకు లీజు కు ఇచ్చిన సందర్భంలో0, ప్రభుత్వానికి,అపోలో యాజమాన్యానికి ఒక ఎం ఓ యు ఒప్పందం కుదిరింది. ఆ యొక్క ఒప్పందం ప్రకారం అమలు చేయకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న వైద్య ఉద్యోగుల బదిలీల విషయంలో ,ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా వైద్య ఉద్యోగుల ట్రాన్స్ఫర్ విషయంలో ఆన్లైన్లో ,సిస్టంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లో వివిధ కేటగిరీలకు సంబంధించిన ఖాళీలు ఎన్ని ఉన్నాయి అని తెలియకపోవడం, వైద్య ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారని , ఆనాడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడంతో సమస్య పరిష్కారం అయిందని తెలిపారు . ప్రస్తుతం జరుగుతున్న ట్రాన్స్ఫర్ విషయంలో వైద్య ఉద్యోగుల సిబ్బంది ఎవరైనా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి ట్రాన్స్ఫర్ కావాలన్నా, చిత్తూరు నుండి వేరే ఆసుపత్రికి బదిలీ కావాలన్నా సిస్టం చూపించకపోవడం శోచనీయం మన్నారు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి పోవడం తప్ప, రావడం లేని పద్ధతుల్లో సిస్టం క్లోజ్ లో ఉన్నదని ఆవేదన చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ,ఇతర ఆసుపత్రి నుండి చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి,బదిలీ కావడానికి సిస్టంలో పొందుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించడంతో, జాయింట్ కలెక్టర్ విద్యాధరి మేడం గారు స్పందిస్తూ, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కే రమాదేవి, స్టాఫ్ నర్సులు సరిత,అంబిక తదితరులు పాల్గొన్నారు.